01ATP30FFF_01ATP30FFF.qxd 30-07-2023 PM 11:12 Page 1



అనంతపురం, 3వ రోడ్డులో పెద్ద సరిగెత్తు సందర్భంగా ఊరేగింపుగా కొనసాగుతున్న ఇమామ్ హుస్సేన్ పీర్లు



మాల్యవంతంలో ఊరేగుతున్న పెద్ద ఖాసీంస్వామి


# అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

సోమవారం 31 జూలై 2023 పేజీలు : 04


# నిర్లక్ష్యమా..అలసత్వమా..

## పామిడిలో ట్రాఫిక్ సమస్య తీరేదెన్నడో..?

- రెండవ ముంబాయిలో ట్రాఫిక్‌తో అనునిత్యం తప్పని కష్టాలు
- రాజకీయ వాగ్దానాలుగా మారుతున్న పోలీసు ఉన్నతాధికారుల చర్యలు



అంబేద్కర్ సర్కిల్ గుత్తి రోడ్డులో స్తంభించిన ట్రాఫిక్



వైఎస్ఆర్ విగ్రహం ముందు స్తంభించిన ట్రాపిక్

**పామిడి, జూలై 30 ప్రభాతవార్త**

వస్త్ర వ్యాపార రంగంలో రెండవ ముంబాయిగా ప్రసిద్ధిగాంచిన పామిడిలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య తీవ్రమౌతోంది. నిర్లక్ష్యమా.. అలసత్వమా.. ట్రాఫిక్ సమస్య తీరేదెన్నడో అంటూ ట్రాఫిక్ సమస్యలను నియంత్రించాల్సిన అధికార వ్యవస్థపై ప్రజలు మండిపడుతున్నారు. ట్రాఫిక్‌ను నియంత్రించాల్సిన పోలీసులు ఆధిశగా ముందుకెళ్ళిన దాఖాలాలు కనిపించకపోవటంతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు చేపడుతామంటున్న పోలీసు ఉన్నతాధికారుల ప్రకటనలు రాజకీయ నాయకుల వాగ్దానాలుగానే మిగిలిపోతున్నాయన్న ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి. ట్రాఫిక్ నియంత్రణపై పోలీసుల చర్యలు నామమాత్రమే ఫలితంగా సమస్య మరింత జఠిలమవుతున్నదని ప్రజలు వాపోతున్నారు. వస్త్ర వ్యాపార నిమిత్తం వస్తున్న వాహనాల రాకపోకలు, ప్రయానికులను తరలిస్తున్న ఆర్టీసీ బస్సులు, గ్రామీణులను తరలిస్తున్న డీజల్ ఆటోలు రోడ్డుకు అడ్డంగా, మద్యలో నిలుస్తుండగా ప్రజలు ఎటూ వెళ్ళలేని పరిస్థితిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలీస్‌స్టేషన్‌కు అతిదగ్గరలో బస్టాండ్, వాల్మీకి, అంబేద్కర్ సర్కిళ్ళు, ఎద్దులపల్లిరోడ్డు, మెయిన్‌బజార్ నందు వాహనాలు, డీజల్ ఆటోల రాకపోకలు విపరీతంగా పెరిగిపోగా వ్యాపార సముదాయం, వివిధరకాల దుఖానాలు, పూలు, పండ్లగంపలు, తోపుడుబండ్లు అధికం కావడం ఇక్కడ ట్రాఫిక్ సమస్య నెలకొంటుంది. అనునిత్యం ట్రాఫిక్ సమస్య నెలకొనడానికి వివిధ రూట్లలో ప్రయాణికులను తరలిస్తున్న డీజల్ ఆటోలు, ఆర్టీసి బస్సులు రోడ్డు మద్యలోనే నిలుస్తుండటం ప్రధాన కారణమన్న అబిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆర్టీసీ బస్సులు, డీజల్ ఆటోలు రోడ్డు పక్కన కాకుండా రోడ్డు మద్యలో నిలిపి వేస్తుండటంతో ఎదురుగా మరో వాహనం ముందుకు వెళ్ళకుండా ట్రాఫిక్ నెలకొంటుండటం ఫలితంగా వాహనచోదకులు, పాదచారులు సతమతమవుతూ ఎలాగోలా బయటపడాలన్న ఆత్రుతతో చిన్నపాటి సందుల్లో దూసుకెళ్తున్న కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశముంది. బైపాస్‌గుండా వెళ్ళాల్సిన లారీలు సైతం పట్టణంలో రాకపోకలు సాగిస్తుండటం సర్వసాదారణంగా మారుతోంది. ఇదివరకూ పోలీసులు, హోంగార్డులను పలుచోట్ల ట్రాఫిక్ నియంత్రణ కోసం నియమించి ఎస్ఐ, సిఐలు పర్యవేక్షించే వారు క్రమంగా అలాంటి చర్యలకు పోలీసులు మంగళం పాడారా అన్న సందేహాలు తలెత్తుతున్నాయి. పోలీసు అధికారులు, సిబ్బంది మొత్తం పోలీస్‌స్టేషన్‌కే పరిమితమమై ట్రాఫిక్ సమస్యను మరిచారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ట్రాపిక్ నియంత్రణా చర్యలు లేకపోవటంతో వాహనాలు, ఆర్టీసీ బస్సులు, డీజల్ ఆటోలు అడ్డూఅదుపు లేకుండా రోడ్డుకు అడ్డంగా, మద్యలో నిలుస్తుండటం ట్రాఫిక్ సమస్యను మరింత జఠిలమౌతోంది. ట్రాఫిక్ నియంత్రణపై పోలీసు ఉన్నతాధికారుల ప్రకటనలు రాజకీయ వాగ్దానాలుగా మారకుండా రెండవ ముంబాయి పామిడిలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రధాన కూడళ్ళలో పోలీసులు, హోంగార్డులను నియమించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# హాజరు రిజిష్టర్‌లో ఫుల్.. 11 దాటితే సిబ్బంది నిల్...

- ఇష్టారాజ్యంగా సచివాలయ సిబ్బంది హాజరు
- సచివాలయంలో సిబ్బంది వ్యక్తిగత దుస్తుల్లో దర్శనం
- యూనిఫారమ్ ధరించకుండా విధులకు హాజరు
- పెడచెవిన పెట్టిన జిల్లా కలెక్టర్ మాట





యూనిఫారమ్ లేకుండా విధులకు హాజరైన సచివాలయ సిబ్బంది

**నంబులపూలకుంట, జూలై 30, ప్రభాతవార్త:**

కుల,మత, పార్టీ, వర్గం అనే తేడా లేకుండా ప్రతి ఒక్క లబ్ధిదారుడుకు సంక్షేమ పథకాలు అందజేయాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలను తీసుకురావడం జరిగింది. లబ్ధిదారులకు కావాల్సిన సేవలు, సంక్షేమ పథకాలు, దృవీకరణ పత్రాలు వంటి సేవలను సకాలంలో పొందడానికి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారు. సచివాలయ సిబ్బందికి ఒక డ్రెస్‌కోడ్‌తో యూనిఫార్ ప్రవేశపెట్టింది. సచివాలయ సిబ్బంది ఖచ్చితంగా యూనిఫారమ్ ధరించే విధులకు హాజరవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం తెలిసిందే. ఇందులో భాగంగానే మండల కేంద్రంలో పది సచివాలయాలు, పది రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయి. ఇందులో దాదాపు 130 మంది దాకా సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. నంబులపూలకుంట మండలంలోని కొన్ని సచివాలయ, రైతు భరోసా కేంద్ర సిబ్బంది విధులకు హాజరయ్యేటప్పుడు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి యూనిఫారమ్‌ను ధరించ కుండా వారికి ఇష్టం వచ్చినట్లు వివిధ డ్రెస్‌లలో సచివాలయాలకు హాజరై ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. గతంలో జిల్లా కలెక్టర్ బస్వంత్‌కుమార్ మండల పరిధిలోని కొన్ని గ్రామ సచివాలయాలను తనిఖీ చేయగా అందులో కొన్ని సచివాలయ సిబ్బంది వారికి కేటాయించిన యూనిఫారమ్‌ను ధరించకుండా విధులకు హాజరవ్వగా జిల్లా కలెక్టర్ వారికి హెచ్చరించి ఖచ్చితంగా యూనిఫారమ్ ధరించి విధులకు హాజరవ్వాలని లేనియెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించి ఎంపిడిఓ ద్వారా షోకాజ్‌నోటీసులు ఇవ్వడం జరిగింది. అయినా కూడా మండలంలోని కొంత మంది సచివాలయాలలో సిబ్బంది యూనిఫారమ్ ధరించకుండా అధికారుల మాటలను బేషారతుగా గాలికందిలేస్తున్నారు. ఎమ్మెల్యే, ఎంపి, ఉన్నతాధికారుల కార్యక్రమాలకు, జూమ్ మీటింగ్‌లకు తప్పా మిగితా రోజులలో తమ వ్యక్తిగత దుస్తుల్లో ప్రత్యక్షమవుతున్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది యూనిఫారమ్ ధరించకపోవడం వల్ల సిబ్బంది ఎవరూ,లబ్ధిదారుడు ఎవరూ అంటు ప్రజలు, రైతులు అయోమయంలో పడుతున్నారు. సచివాలయ సిబ్బందికి యూనిఫారమ్ ధరించి విధులకు హాజరవ్వాలంటూ స్థానిక ఎంపిడిఓ పలు మార్లు హెచ్చరించినా పెడచెవిన వేసుకుంటూ నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇదిలా ఉంటే సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకుండా వారికి ఇష్టం వచ్చిన సమయంలో వస్తూ పోతూ ఉంటారు. రిజిస్టర్‌లో అందరూ హాజరైనట్లు ఉంటాయి కానీ సచివాలయాలలో కొంత మంది మాత్రమే సిబ్బంది విధులు నిర్వహింస్తూ ఉంటారు. మిగితా వారు హాజరు రిజిష్టర్‌లో సంతకం పెట్టి, బయెమెట్రిక్‌లో నమోదు చేసుకొని వారి వ్యక్తిగత పనుల మీద తిరుగుతూ టీస్టాల్‌లలో, హోటల్స్, దుకాణాలలో కబుర్లు చెప్పుకుంటుంటే, మరికొందరు ఛరవాణీలలో కాలక్షేపం చేస్తూ ఉంటారు. మండలంలోని కొన్ని గ్రామ సచివాలయాలలో 11 దాటితే ఖాళీ కూర్చీలు దర్శనమిస్తాయి. గ్రామ సచివాలయాల సిబ్బంది నిర్లక్ష్యానికి కారణం మండలంలోని ఉన్నతాధికారులు తనిఖీలు చేయకపోవడమే వల్లనే వీరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు, రైతులు, లబ్ధిదారులు చెబుతున్నారు. మండలంలో ఉన్నతాధికారులు, ఎంపిపి, ఎంపిడిఓలు స్పందించి సచివాలయ సిబ్బంది తీరును మార్చి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మండలంలోని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

# ఇలా ఉంటే నీరెలా పారుతుందో..!

- -మోపిడి ఛానల్‌వద్ద పీఏబీఆర్ కాలువ నిండా కూలిన రెగ్యూలేటర్ శిథిలాలే
- -మరో రెండుమూడు రోజుల్లో కాలువకు నీళ్లొస్తున్నా స్పందించని అధికారులు
- -రెగ్యూలేటర్ లేక పొలాలకు వెళ్లిరావడానికి రైతులకు తప్పని అవస్థలు
- -నాలుగేళ్ళుగా ప్రతిపాదనలుతప్ప నిధులు మంజూరు చేయని ప్రభుత్వం



మోపిడి గ్రామంవద్ద హెచ్ఎల్‌సీ లింక్ ఛానల్‌వద్ద రెగ్యూలేటర్ కూలిపోయిన కట్టడాలు పీఏబీఆర్ కాలువలో అడ్డంగా ఉన్న దృశ్యాలు

**ఉరవకొండ, జూలై 30 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మోపిడి గ్రామంవద్ద హెచ్ఎల్‌సీ ప్రధాన కాలువ లింక్‌ఛానల్ రెగ్యూలేటర్ కూలిపోగా వాటి శిథిలాలు తొలగించకపోవడంతో కాలువలో నీరు పారేందుకు అడ్డంకులు ఏర్పడతున్నాయి. తుంగభద్ర జలాశయం నుంచి హెచ్ఎల్‌సీ కాలువకు రెండు రోజుల క్రితం నీరు విడుదల చేయగా శనివారం రాత్రి బొమ్మనహాల్‌వద్ద 105 కిలోమీటరు రాష్ట్ర సరిహద్దుకు చేరుకున్నాయి. నీరు ప్రస్తుతం కణేకల్లులోని చిక్కణ్ణేశ్వర వడియార్ చెరువుకు వెళుతోంది. అక్కడి నుండి కాలువకు మరో రెండు మూడు రోజుల్లో నీరు విడుదలయ్యే అవకాశం ఉండగా మోపిడి లింక్ ఛానల్ నుండే నీరు ఇటు పీఏపీఆర్, అటు ఎంపీఆర్‌కు వెళ్లాల్సి ఉంటుంది. అయితే దాదాపు మూడేళ్ల క్రితం పూర్తిగా కూలిపోయిన మోపిడి లింక్ ఛానల్ రెగ్యూలేటర్ కట్టడాలను నేటికీ తొలగించకపోవడంతో కట్టడాలు, వాటిని తాకి నిలిచిపోయిన వ్యర్థాలు, చెట్ల కొమ్మలు నేడు కాలువలో నీరు పారేందుకు వీలులేకుండా అడ్డంకిగా మారుతున్నాయి. నూతన రెగ్యూలేటర్, కాలువ మరమ్మతులకు పలు ప్రతిపాదనలు వెళ్లినా ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంపై రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాలువలో నీరు లేనిసమయంలో కాలువలో పడిన శిథిలాలపై నుండి తాము అతికష్టం మీద రాకపోకలు సాగిస్తున్నామని కాలువకు నీరు వస్తే తాము పొలాలకు ఎడ్లబండ్లలో వెళ్లి రావడానికి వీలుండదని అంటున్నారు. ఆమిద్యాల, రాకెట్ల గ్రామాల మీదుగా పొలాలకు వెళ్లి రావాల్సి వస్తోందంటున్నారు. ప్రభుత్వం నూతన రెగ్యూలేటర్‌ను నిర్మించి తమ కష్టాలు తీర్చాలని ఆలోపు కాలువలో నీరు పారేందుకు అడ్డంకిగా మారిన కట్టడాల శిథిలాలను తొలగించాలని కోరుతున్నారు.









# బస్సు కిటికీ అద్దాలు పగిలి ప్రయాణికునికి స్వల్పగాయాలు

- -తిరుపతి - హిందూపురం బస్సు రన్నింగ్‌లో ఘటన
- -హెల్మెట్ పెట్టుకుని ఆర్టీసి బస్సు ఎక్కాలేమో -డొక్కు బస్సులకు లగ్జరీ చార్జీల వసూళ్లు




కిటికీ అద్దం పగిలి సీటుపై పడిన దృశ్యం




ఘటన జరిగిన తిరుపతి హైటెక్ బస్సు

**హిందూపురం, జూలై 30 ప్రభాతవార్త**

సురక్షిత ప్రయాణానికి ఏపిఎస్ ఆర్టీసి బస్సులో ప్రయాణించండి అని ప్రచారం చేసే ఆ సంస్థ అధికారులు వారి మాటలు వట్టివే అని ప్రయాణీకుల భద్రతకు ఏమాత్రం గ్యారెంటీ లేదని చెప్పే సంఘటన ఇది. వివరాలు ఇలా వున్నాయి. హిందూపురం డిపోకు చెందిన తిరుపతి నుండి హిందూపురం వస్తున్న లగ్జరీ బస్సులో పట్టణానికి చెందిన సూర్యకుమార్ అనే ప్రయాణికునిపై బస్సు కిటికీ అద్దాలు పగిలి పడ్డాయి. ఆ సమయంలో ప్రయాణీకుడు జర్కిన్, దానికి సంబంధించిన క్యాప్ కూడా వేసుకుని వుండడంతో తలకు ఇతర శరీరభాగాలకు తృటిలో ప్రమాదం తప్పింది. చేతులకు గాజు ముక్కలు గుచ్చుకుని స్వల్ప గాయాలయ్యాయి. ఆదివారం తెల్లవారుజామున పాలసముద్రం సమీపంలో బస్సు బస్తున్న సమయంలో ఈ సంఘటన జరిగింది. కిటికీ అద్దం పగిలిన సమయంలో పెద్ద శబ్దం వచ్చి ప్రయాణీకులు కేకలు వేసినప్పటికి అర్టీసి బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా ఏమాత్రం విచారించకుండానే బస్సును పోనివ్వడంతో సహచర ప్రయాణీకులు డ్రైవర్ తీరుపై మండిపడ్డారు. బస్సు హిందూపురం చేరుకున్నాక బాధిత ప్రయాణికుడు ఏపిఎస్‌ఆర్టీసి రాష్ట్ర ఎండి ద్వారక తిరుమలరావుకు ఫోన్‌లో ఈ విషయంపై ఫిర్యాదు చేశారు. ఎప్పుడు ఎన్ని గంటలకు ఎలా జరిగింది అన్న వివరాలను ఆయన ఆరా తీశారు. త్వరలోనే కొత్త బస్సులు కేటాయించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. 6 లక్షల కిలోమీటర్ల తరువాత వాటి స్థానంలో కొత్త హైటెక్ లగ్జరీ బస్సులు వేయాల్సి వున్నప్పటికి 14 లక్షల కిలోమీటర్లు తిరిగిన వాటినే నడుపుతూ డొక్కు బస్సులకు ప్రయాణీకుల నుండి లగ్జరీ చార్జీలను గుంజుతున్నారని కార్మిక సంఘాలు, ప్రయాణీకుల నుండి తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆ ప్రయాణీకుడికి సత్యసాయి జిల్లా రీజినల్ మేనేజర్ మధుసూదన్ ఫోన్ చేసి మాట్లాడుతూ ఇలాంటి ప్రమాదాలు మరోమారు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇదిలా వుండగా హిందూపురం ఆర్టీసి డిపోలో 99 బస్సులు వుండగా వాటిలో 44 అద్దె బస్సులు వున్నాయి. మిగిలిన 55 సంస్థ బస్సుల్లో 80 శాతం వరకు ఇప్పటికే కాలం చెల్లినవిగా వున్నట్లు తెలిసింది. పల్లె వెలుగు నుండి సూపర్‌లగ్జరీ మొదలగు అన్ని సర్వీసులు కూడా బస్సు రన్నింగ్‌లో రేకు, కిటికీ అద్దాలు కదిలే శబ్దాలు రావడం, గేర్లు సరిగా పడకపోవడం తదితర వాటితోనే నిర్వహిస్తూ ప్రయాణీకుల ప్రాణాలతో ఆర్టీసి అధికారులు చెలగాటమాడుతున్నారు. ఆర్టీసి బస్సుల్లో ప్రయాణం చేయాలంటే తమ భద్రత కోసం ప్రజలు హెల్మెట్ ధరించడం, ఇతర రక్షణ ఏర్పాట్లు చేసుకోవాల్సి వుంటుందేమో.

# నాలుగేళ్ల వైకాపా ప్రభుత్వంలో ఏం చేశారో చెప్పండి

- ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం
- జిల్లాకు అన్యాయం చేసింది కాక బుకాయిస్తున్నారు
- పరిటాల శ్రీరామ్‌తో కలిసి జీడిపల్లి-పేరూరు కాలువను, ఆత్మకూరు దగ్గర పరిశీలించిన పరిటాల సునీత



సింగనగుట్ట దగ్గర గత తేదేపా ప్రభుత్వం హయాంలో జీడిపల్లి రిజర్వాయర్ రెండవ లిఫ్ట్ దగ్గర ఆగిపోయిన పనులను పరిశీలిస్తున్న దృశ్యం

**అనంతపురం, జులై 30 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల విషయంలో గత నాలుగేళ్ల వైకాపా ప్రభుత్వంలో ఏం పురోగతి సాధించారని ప్రశ్నిస్తే ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి హరికథ చెబుతున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులను పరిశీలించేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు వస్తున్న నేపథ్యంలో.. ఆమె పరిటాల శ్రీరామ్‌తో కలిసి ఆత్మకూరు మండలంలో పర్యటించారు. ఆత్మకూరు మండలకేంద్రానికి సమీపంలోని సింగనగుట్ట దగ్గర గత తేదేపా ప్రభుత్వం హయాంలో జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరురిజర్వార్‌కు నీరందించే కాలవ రెండవ లిఫ్ట్ దగ్గర ఆగిపోయిన పనులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలోధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, ఆత్మకూరు మండలానికి చెందిన టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మిగతా 3లో...










02ATP30_02ATP30.qxd 30-07-2023 PM 11:04 Page 1



## తేనేటి విందుకు హాజరైన వైసిపి ఇన్‌చార్జ్



ముతవల్లి నివాసంలో దీపికా వేణురెడ్డిలు

**హిందూపురం, జూలై 30 ప్రభాతవార్త**

హిందూపురం జామియా మసీదు కమిటీ సానే ముతవలి హుమయూన్ స్వగృహంలో ఏర్పాటు చేసిన తేనేటి విందుకు హిందూపురం వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త దీపికా వేణురెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు దీపికి దంపతులను సన్మానించారు. ఈ విందులో బాబురెడ్డి, చిలమత్తూరు ఎంపిపి పురుషోత్తంరెడ్డి, మున్సిపల్‌వైస్‌చైర్మన్ జబీవుల్లా, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం



నూతన కమిటీ సభ్యులు

**హిందూపురం టౌన్, జూలై 30 ప్రభాతవార్త**

ఐక్యతతోనే బ్రాహ్మణుల అభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘం సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోసూరు సతీష్‌శర్మ, రాష్ట్ర కోశాధికారి మనోహరరావులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నానెప్పనగర్‌లోని శ్రీగాయత్రి మందిరంలో స్వాతంత్ర్య సమరయోధులు కల్లూరు సుబ్బారావు మనవడు కల్లూరు ఆదినారాయణరావు అధ్యక్షతన నిర్వహించిన శ్రీసత్యసాయి జిల్లా బ్రాహ్మణ సమాఖ్య నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారోత్సవం జరిగింది. ఈ సందర్భంగా సమైక్య నాయకులు మాట్లాడుతూ సంఘాలు సమాఖ్యాలు అభ్యున్నతి సాధించాలంటే కమిటీ కార్యవర్గ సభ్యులతో పాటు బ్రాహ్మణ కుటుంబాలన్నీ సహకారం అందిస్తే అభివృద్ధి పథంలో నడవవచ్చున్నారు. అనంతరం జిల్లా సమాఖ్య అధ్యక్షునిగా దేశాయి మురళి, ప్రధాన కార్యదర్శిగా టిఎస్ ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా రామమూర్తి, శ్రీనివాస్, కోశాధికారిరిగా కల్లూరు మల్లికార్జునరావు, జాయింట్ సెక్రటరీలుగా నంజుండరావు, వెంకటేష్, మారుతీరావు, సత్యనారాయణ రావుతో పాటు 7 మంది కార్యవర్గసభ్యులకు నియామక పత్రాలను అందచేసి ప్రమాణీ స్వీకారం చేయించారు.

## ద్విచక్రవాహనం ఢీ - మహిళకు తీవ్రగాయాలు



చికిత్స పొందుతున్న దృశ్యం

**అమరాపురం, జూలై 30 ప్రభాతవార్త**

మండలంలోని అలదపల్లి గ్రామానికి చెందిన నింగమ్మ (30) అనే మహిళను ద్విచక్రవాహనం ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడడంతో ఆమెను 108లో మడకశిర ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా ద్విచక్రవాహన దారుడు హనుమంతనపల్లి రమేష్‌కు కూడా గాయాలు కావడంతో అతన్ని కూడా 108లో ఆసుపత్రికి తరలించారు. గాయాలపాలైన వారిని మాజీ ఎమ్మెల్యే ఎ.ఈరన్న, సర్పంచులు గిరిజమ్మ, ఈరన్న, నరసింహామూర్తిలు పరామర్శించారు.

## రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడిగా సత్యలోకేష్



రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడు లోకేష్

**పావగడ, జూలై 30 ప్రభాతవార్త**

పావగడ రోటరీ క్లబ్ 34వ అధ్యక్షులుగా ఆదివారంరోటరీ క్లబ్ భవనంలో సత్య లోకేష్ పదవి బాధ్యలు స్వీకరించారు. రోటరీ క్లబ్ పిడిజి రొటరియన్ హెచ్ రాజేంద్రరై సత్య లోకేష్‌కు మెడల్ వేసి బాధ్యతలు అప్పగించారు. నూతన కార్యదర్శిగా వి.రామాంజినినియమించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. నిరుద్యోగ మహిళలకు ఉచితంగా ఆరు నెలల టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈక ఆర్యక్రమంలో మహ్మద్ ఇమ్రాన్, గొర్తి నాగరాజు, కమల్‌బాబు, మురళీ, రామనాథ్, వైయస్ హనుమంతరాయ, డాక్టర్ ప్రభాకర్, కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు కట్టా నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పిఎఫ్ కోసం ఉద్యోగులు డిమాండ్



మాట్లాడుతున్న ఉద్యోగులు

**పావగడ, జులై 30 ప్రభాతవార్త**

పావగడ పట్టణంలోని స్వామి వివకానంద గ్రామాంతర ఆరోగ్య కేంద్రంలో పిన చేసిన వారికి పిఎఫ్ డబ్బులు జపానంద స్వామిజీ సరిగా ఇవ్వడంని పిఎప్ డబ్బులు సక్రమంగా ఇవ్వాలని విధుల నుంచి తొలగించబడిన ఉద్యోగులు డిమాండ్ చేశారు.

ఆదివారం పావగడ పట్టణంలోని పిడబ్ల్యూడి గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి స్వామిజీ ఆసుపత్రిలో ఓపిడిలో పని చేసిన నాగమణి అనే ఉద్యోగిని మాట్లాడుతూ.. నన్ను ఉన్నఫలంగా ఉద్యోగం నుంచి తీసివేసి పిఎఫ్ డబ్బులు కూడా సరిగా ఇవ్వలేదని జపానంద స్వామి, శోభ, జయశ్రీలపై ఆరోపించారు. తాను 32సంవత్సరాల నుంచి పని చచేస్తూ కేవలం 150 రూపాయల నుంచి ప్రస్తుతం 6700రూపాయల జీతం వరకు పని చేశానన్నారు. కానీ నాకు ఆరోగ్యం సరిగా లేదని కుంటి సాగు చెబుతూ నాకు కూడా తెలియకుండా నా కొడుకుని పిలిపించికుని 65 వేల రూపాయలు పీఎఫ్ అమౌంట్‌ని చెప్పి ఇచ్చారని నన్ను కూడా ఉద్యోగం నుంచి తీసివేశారని ఉన్న ఫలంగా ఉద్యోగం నుంచి తీసివేస్తే ఎలా బ్రతకాలని నా కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలని కన్నీట పర్యంతమయ్యారు. నాకు న్యాయం చేయాలని కోరారు. హెల్ప్ సొసైటీ అధ్యక్షులు మానం శశికిరన్ మాట్లాడుతూ.. స్వామిజీ ఆసుపత్రిలో పని చేసిన వారిని ఉన్నఫలంగా ఏదో ఒక నెపంతో తొలగించి అంతో ఇంతో పిఎఫ్ డబ్బులు అని చెప్పి చేతిలో పెట్టి పంపిస్తారని పిఎఫ్ నెంబర్ వివరాలు అడిగితే వారిని స్వామిజీ బెదిరిస్తారని ఆరోపించారు.

అనంతరం మల్లికార్జున మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాలుప్రకాష్, వెంకటనాయుడు, తదితరులు ఉన్నారు. వీరికి రైతు సంఘం అధ్యక్షులు నాగభూషణ్‌రెడ్డి మద్దతు పలికారు.

## రాయలసీమ రైతాంగానికి తీరని ద్రోహం చేసిన జగన్‌రెడ్డి

**- తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి**



డాక్టర్ శ్రీనివాసమూర్తి

**గుడిబండ, జులై 30 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా మనవడిగా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి హోదాలో హామీ ఇచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లయినా కొత్తగా ఒక ఎకరా కూడా సాగులోకి తీసుకురాలేక రాయలసీమ రైతాంగానికి ముఖ్యమంత్రి జగన్ తీరనిద్రోహం చేశారని తేదేపా రాష్ట్ర కార్యదర్శి డా.శ్రీనివాసమూర్తి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగానికి జీవనాధారమైన హంద్రీనీవా ప్రాజెక్టుకు తెదేపా హయాంలో చంద్రబాబు 1100 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కాలువ విస్తరణపనులు 45 శతం పూర్తి చేస్తే జగన్‌రెడ్డి కాలువ సామర్థ్యాన్ని 6వేల క్యూసెక్కులకు పెంచుతామని, ప్రధాన కాలువకు సమాంతరంగా మరో కాలువ తవ్వి 1000 క్యూసెక్కుల వరద నీటిని తరలిస్తామని ప్రగల్భాలు పలికి గంపెడు మట్టి కూడా తీయలేకపోయారని అలాగే మడకశిర బ్రాంచి కెనాల్‌పనులు పూర్తిగా ఆగిపోయాయని మడకశిర నియోజకవర్గంలోని రాళ్లపల్లి, రత్నగిరి రిజ్వాయర్ల నిర్మాణం ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని దుయ్యబట్టారు. ఈ క్రమంలో చంద్రబాబునాయుడు చేపట్టిన రాయలసీమ ప్రాజెక్టులు సందర్శన కోసం ఈ ప్రాంత వాసులు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారని అన్నారు.

## గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన చైర్మన్



రికార్డులను తనిఖీ చేస్తున్న చైర్మన్

**పెనుకొండ, జులై 30 ప్రభాతవార్త**

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమామోహన్‌రెడ్డి ఆదివారం తనిఖీ చేశారు. ఈస ందర్భంగా గ్రంథాలయానికి సంబంధించిన పలు రికార్డులు పరిశీలించి, గ్రంథాలయ పన్ను వసూలుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం గ్రంథాలయం యొక్క పనితీరును, అందుబాటులో ఉన్న పుస్తకాలను తదితర సౌకర్యాలను వచ్చిన పాఠకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లాగ్రంథాలయ సంస్థ అధ్యక్షులు యల్‌యం మోహన్‌రెడ్డి, గ్రంథాలయ అధికారి మహబూబ్‌బాషా, పాఠకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహర్రం వేడుకలు



జల్దికి వెళుతున్న పీర్లు దృశ్యం

**పుట్టపర్తిటౌన్, జులై 30, ప్రభాతవార్త**

మొహర్రం వేడుకలను పుట్టపర్తిలో ఘనంగా జరుపుకున్నారు. పెద్ద బజారులో కొలువైన పీర్లను ఆదివారం జల్దీకి తీసుకెళ్లారు. పీర్లను మంగళవాయిద్యాల నడుమ డప్పులతో ఊరేగించారు. యువత కేరింతలు కొడుతూ అలావు తొక్కారు. హనుమాన్ సర్కిల్‌కు పీర్లు చేరుకునేలోపు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. పలువురుచక్కెర చదివింపులు చేసుకున్నారు. కొందరు పూలుకాయ కర్పూరం సమర్పించుకున్నారు. ఈ పండుగ ముస్లిం సోదరులది అయినప్పటికీ అధిక సంఖ్యలో హిందువులు పాల్గొని ఐకమత్యాన్ని చాటుకున్నారు. స్నేహానికి పవిత్రతకు చిహ్నంగాజరిగే ఈ వేడుకలు వైభవంగా జరిగాయి. అనంతరం పీర్లను జల్దికితీసుకెళ్లారు. ఎలాంటి ఘర్షణలు జరగకుండా సిఐ బాలసుబ్రమణ్యంరెడ్డి ఆధ్వర్యంలో గట్టిపోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## బస్టాండ్ లేక.. ప్రయాణికులకు తప్పని స్టాండింగ్

**అగళి, జులై 30 ప్రభాతవార్త**

పేరుకేమో మండల కేంద్రం కానీ కనీస సౌకర్యాలు కూడా మండల కేంద్రంలో నోచుకోవం లేదని అగళి ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటివి వచ్చినా కూడా మండల కేంద్రంలో పదుల సంఖ్యలో అటు ఆర్టీసి బస్సులు, ఇటు ప్రైవేట్ బస్సులు తిరుగుతున్నా బస్టాండ్ లేక పోవడంతో ప్రయాణికులు బస్సుల కోసం నిరీక్షిస్తూ స్టాండింగ్‌లో ఉండాల్సిన పరిస్థితి. అగళి నుంచి మడకశిర, హిందూపురం, పెనుకొండ, పుట్టపర్తి, అనంతపురం, కళ్యాణదుర్గం, రాయదుర్గం లాంటి ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రయాణికులు తప్పనిసరిగా రెండు మూడు బస్సులను మార్చి జిల్లా కేంద్రానికి చేరుకోవాల్సిన పరిస్థితి. బస్సుల కోసం గంటల తరబడి ప్రయాణికులు నిరీక్షించాల్సి వస్తోంది. కనీసం బస్టాండ్ కానీ, బస్సు షెల్టర్ కానీ లేక పోవడంతో వానొచ్చినా, ఎండ వచ్చినా, జోరుగా గాలులు వీచినా రోడ్డుపైనే ప్రయాణికులు నిలుచుకోవాల్సిన పరిస్థితి. దీనికితోడు మండలకేంద్రంలో ఎలాంటి డ్రైనేజీ సౌకర్యం లేక పోవడంతో మురికి నీటిని ఇళ్ల శుభ్రం చేసిన నీటిని కూడా రోడ్లపైనే వేయాల్సిన పరిస్థితి. ఆ మురికి నీటిలో చెత్తా చెదారం చేసి మురికి అధికమై దుర్గంధాన్ని వెదజల్లుతాయి. ఆ మురికిలోనే పందులు, ఈగలు, దోమలు, స్వైర విహారం చేయడంతో ప్రజలు రోగాల భారిన పడతారు. కావున సంబంధిత అధికారులుచొరవ తీసుకుని అగళికి బస్టాండ్ లేకపోయినా కనీసం పెద్దగా బస్సు షెల్టర్‌నైనా నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు. అదే విధంగా మురికి కాలువలను ఏర్పాటు చేసి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. బస్సుల కోసం ప్రయాణికులు నిరీక్షిస్తున్న సమయంలో మల మూత్ర విసర్జనకు కూడా మరుగుదొడ్ల సౌకర్యం లేక పోవడంతో మరింత ఇబ్బందులను, ముఖ్యంగా మహిళ్యా ప్రయాణికులు ఎ దుర్కొంటున్నారు. బస్సు కోసం ప్రయాణికులు వస్తే కనీసం మల మూత్ర విసర్జనకు కూడా సౌకర్యం లేక పోవడంతో మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటన్నింటినీ సంబంధిత ఉన్నతాధికారులుచొరవ తీసుకుని పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అగళిప్రజలు అంటున్నారు.

## కడప ఉక్కు కర్మాగారం ఏర్పాటు కోరుతూ నేడు ధర్నా

**పుట్టపర్తిటౌన్, జులై 30, ప్రభాతవార్త**

కడపలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిరశిస్తూ సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.ఎస్.వెంకటేష్ తెలిపారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం విభజన హామీలు, కడపలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుపై సీమకు ద్రోహం చేసిందన్నారు. బిజెపి తన రాజకీయ స్వప్రయోజనాల కోసం రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తోందన్నారు. కడపలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తే సీమ అభివృద్ధితో పాటు వేలాది మందికి ఉపాధి లభిస్తుందని, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరశిస్తూ కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలో అన్ని వర్గాల ప్రజలు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మోడి ,అమిత్‌షాలు కార్పోరేట్లకు కొమ్ము కాస్తున్నారు

**-ప్రైవేటీకరణ, లేబర్‌కోడ్లకు వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలి**

**-ఇఫ్టూ ఆలిండియా జనరల్ సెక్రటరీ టి.శ్రీనివాసులు పిలుపు**



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న టి.శ్రీనివాసులు

**గుంతకల్లు టౌన్, జూలై 30 ప్రభాతవార్త**

ప్రజలు తమ శ్రమశక్తితో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు, కార్పోరేట్ సంస్థలకు అప్పచెబుతూ మోడి, అమిత్‌షాలు వారికి కొమ్ము కాస్తున్నారని ఇఫ్టూ ఆలిండియా జనరల్ సెక్రటరీ టి.శ్రీనివాసులు మండిపడ్డారు. ప్రైవేటీకరణ, లేబర్‌కోడ్లకు వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలన్నారు. స్థానిక ఆలూరు రోడ్డులోని గాయత్రి ఫంక్షన్‌హాల్‌లో గత రెండు రోజులుగా జరుగుతున్న ఐఎఫ్‌టియు రాష్ట్ర వర్క్‌షాప్, రాజకీయ తరగతులు ఆదివారం ముగిశాయి. ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షులు పి.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ రంగసంస్థలైన పోస్టల్, టెలికాం, బిఎస్‌ఎన్‌ఎల్, ఇన్సూరెన్స్, తదితర రంగాలకు చెందిన లక్షల కోట్ల ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్మిక వర్గం తరతరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్‌కోడ్లుగా మార్చారని ఆరోపించారు. కార్మిక వర్గానికి ఇవి గుదిబండలుగా మారాయన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం కులాల మధ్య చిచ్చులు పెట్టి మతోన్మాదశక్తులను రెచ్చగొడుతోందన్నారు. వీటన్నింటిని ప్రజలు గమనించాలని కోరారు. అనంతరం ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, జె.వెంకటేశ్వర్లు, హరికృష్ణ, వెంకటేశ్వరరావు, భారతి అధ్యక్ష వర్గంగా వ్యవహరించి కార్మిక వర్గానికి పిలుపు అనే అంశంపై వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణకార్మిక సంఘం, మోటర్, హమాలి, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ అనే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.సురేష్, ఏసు, చిన్నా, రామాంజి, సత్తార్, జిలాన్‌బాష, హనుమంతు పాల్గొన్నారు.

## అంజుమన్ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి



రౌండ్‌టేబల్ సమావేశంలో మాట్లాడుతున్న ఆలం నవాజ్

**గుంతకల్లు టౌన్, జూలై 30 ప్రభాతవార్త**

నూతన అంజుమన్ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ముస్లిం మైనార్టీ ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఆదివారం స్థానిక ఈద్గా ఫంక్షన్‌హాల్‌లో 23 ముస్లిం మైనార్టీ సంఘాలు రౌండ్‌టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశాయి. గత 9 ఏళ్లుగా కమిటి ఎంపిక పెండింగ్ పడుతూ వస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుత కమిటీ మూడేళ్ల కాలం ముగిసినా నూతన కమిటీని ఎన్నుకోవడం కాలయాపన చేస్తున్నారన్నారు. వక్ఫ్‌బోర్డు అధికారుల ప్రమేయంతో ఎన్నికలు జరిపిస్తామని కాలయాపన చేయడం సరికాదన్నారు. గతంలో మాదిరిగా కాకుండా బాగా చదువుకున్న వ్యక్తులను కమిటీ అధ్యక్షులుగా బ్యాలెట్ ద్వారా ఎన్నుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లింమైనార్టీ ప్రజాసంఘాల నాయకులు సిమెంట్ వలి, హాజీఅమోద్‌సాబ్, పాన్‌షాప్ రఫిక్, ఆలంనవాజ్, గౌస్, మాలిక్‌సాహెబ్, సర్ఫుద్దిన్, హారీఫ్, జాఫర్, ఇర్ఫాన్, రజా, మౌలాలి, బాష, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో క్రైస్తవుల ర్యాలీ



క్రైస్తవులు ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**గుత్తి, జూలై 30 ప్రభాతవార్త**

గుత్తి మున్సిపాలిటీలో ఆదివారం క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శాంతిర్యాలీ నిర్వహించారు. గుత్తిఆర్‌ఎస్ నుండి ఎన్‌టిఆర్ సర్కిల్ మీదుగా గాంధీచౌక్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా సంఘాల నేతలు మాట్లాడుతూ మణిపూర్‌లో హింసాయుత వాతావరణం నెలకొనడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల మధ్య కుమ్ములాటల్లో అమాయక స్త్రీలపై అత్యాచారాలు, నగ్నంగా ఊరేగింపులు, హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోవడం అణాగరికమైన చర్యని వారు అభివర్ణించారు. ఆ రాష్ట్రంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు రెవరెండ్ అద్భుతకుమార్, దేవిడ్‌నాయక్, సింగ్, కెపి బాబు, పెద్దసంఖ్యలో క్రైస్తవులు హాజరయ్యారు.

## పరిహారంతో పత్తి రైతును ఆదుకోవాలి



కాదలూరులో దెబ్బతిన్న పత్తి పంటను చూపుతున్న రైతు

**డి.హిరేహాళ్ జులై 30 ప్రభాతవార్త**

ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పత్తి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం బీమా పరిహారం మంజూరుచేసి ఆదుకోవాలని డి.హిరేహాళ్ మండల మాజీ ఎంపీపీ పాటిల్ సైలజ భర్త తెదేపా మండల బూత్ కమిటీల కన్వీనర్ పాటిల్ మోహన్‌రెడ్డి మీడియా ముఖంగా కోరారు. ఆదివారం ఆయన కౌలు, భూ యజమానులైన పంట సాగుచేసిన పత్తి రైతుల బాధలు, ఆర్థిక నష్టం, పంట నష్ట పోయిన విస్తీర్ణం పంట దిబ్బఇన్న విదానం తదితర అంశాలను విశదీకరిస్తూ పత్రికల ద్వార రైతుల తరుపున ప్రభుత్వం దృష్టకి తీసుకెళ్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. డి.హిరేహాళ్ మండలంలోని 16 పంచాయతీల్లో కౌలు రైతులు, ఇతర రైతులు 5000ల ఎకరాల విస్తీర్ణంలో పత్తి పంట నష్ట పోయారని కౌలు రైతులు ఎకరాకు రూ.50 వేల నుంచి రూ.70 వేల దాకా, భూమి యజమానులు రూ.30 వేల నుండి రూ. 30 వేల నుండి రూ.50 వేల వరకు పంట నష్టపోయారని ఆయన చెప్పారు. గత 15 రోజులులగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండంతో మండలంలోని కాదలూరు, డి.హిరేహాళ్, మలపనగుడి, పులకుర్తి, జాజరకల్లు, గొడిసెలపల్లి, కల్యం, మురడి, దొడగట్ట గ్రామాల్లో రైతులు పత్తి పంట సాగుచేసి నష్టాల్లో కూరుకు పోయారని నిరాశ్రయులైన అన్నదాతలను ఆదుకోవడం ప్రభుత్వం బాధ్యతని ఆయన వివరించారు. ప్రభుత్వం గత ఏడాది కూడా తక్కువ మంది పత్తి రైతులకు మాత్రమే పరిహారం అందించి చేతులు దులుపు కుందని ఈ సారి అలా కాకుండా ప్రతి రైతుకు పరిహారం అందించాలని ఆయన చెప్పారు. అందుకు వ్యవసాయాధికారులు మండలంలో పత్తి సాగుతో నష్ట పోయిన రైతుల జాబితా పక్కాగా తయారుచేసి ప్రభుత్వంకు పంపి రైతులకు న్యాయం చేయాలని ఆయన తెలిపారు. గత సంవత్సరం అర్హులైన రైతులకు బీమా పరిహారంలో మొండిచేయి చూపారని ఇప్పుడు అలా కాకుండా అర్హులైన రెతులను గుర్తించి పంట నష్ట పరిహారంకు ఎంపిక చేయాలని ఆయన చెప్పారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి



మాట్లాడుతున్న మేరి

**రామగిరి, జులై 30 ప్రభాతవార్త**

మహిళలు ఆర్థికంగా ఎదగాలని టింబక్టు కలెక్టివ్ స్వచ్ఛంద సంస్థ చైర్‌పర్సన్ మేరి అన్నారు. ఆదివారం రామగిరిలోని మహిళా శక్తి సొసైటీ పొదుపు సంఘం 21వ వార్షిక మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు ప్రతి ఒక్కరు చదువు కోవడం, తమ పిల్లలను చదివించడం చేయాలన్నారు. మహిళలు వ్యక్తిగత స్వేచ్ఛ, సమానత్వం కోసం మహిళలందరు సమైక్యంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అశ్విని, సుకన్య, రమ్య, గౌరి, రమీజ పాల్గొన్నారు.

## పోలేపల్లి కాలువను పరిశీలన



కాలువను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

**రామగిరి, జులై 30 ప్రభాతవార్త**

మండలంలోని పోలేపల్లి చెరువుకు హంద్రీనీవా కాలువ ద్వారా వచ్చే నీటి కాలువను ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు ఆదివారం పరిశీలించారు. హంద్రీనీవా కాలువ ద్వారా చెరువుకు నీటిని తెచ్చేందుకు ఉన్న కాలువను సక్రమంగా తయారు చేయాలని వారు డిమాండ్ చేశారు. చెరువుకు సంవృద్ధిగా నీరు వస్తే రైతులకు ఎంతో ఉపయోగమన్నారు. ఇప్పటికే ఈ విషయంపై అధికారుల దృష్టి కూడా తీసుకెళ్లామని దీనిపై స్పందన రాకపోతే ఆందోళన చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు మహీదేవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జెవి.రమణ, మండల ప్రధాన కార్యదర్శి పోలేపల్లి ముత్యాలప్ప, రైతులు మారెప్ప, ఈశ్వరయ్య, రామాంజినేయులు, కిష్టప్ప పాల్గొన్నారు.

## ఓటరు వెరిఫికేషన్ తహాశీల్దారు తనిఖీ

**రామగిరి, జులై 30 ప్రభాతవార్త**



ఓటరు వెరిఫికేషన్‌ను పరిశీలిస్తున్న తహాశీల్దారు

మండలంలో జరుగుతున్న ఓటరు వెరిఫికేషన్‌ను ఆదివారం తహాశీల్దారు నారాయణస్వామి తనిఖీ చేశారు. ఆయన పేరూరు, దుబ్బార్లపల్లి, నసనకోట, కొండాపురం తదితర గ్రామాలలో ఆయన ఓటరు వెరిఫికేషన్‌ను పరిశీలించారు. బిఎల్‌ఓలతో ఓటరు జాబితాలో ఏవైనా సమస్యలుంటే విచారిస్తున్నారు. ఇరు పార్టీల వారిని వెంట పెట్టుకుని ఓటరు వెరిఫికేషన్‌ను పరిశీలించారు. సక్రమంగా ఓటరు వెరిఫికేషన్ జరగాలని బిఎల్‌ఓలను ఆదేశించారు.

## భక్తి శ్రద్ధలతో జలది



ఊరేగింపుగా జలదికి వెళ్తున్న పీర్లు

**రామగిరి, జులై 30 ప్రభాతవార్త**

మండలంలో పలు గ్రామాలలో ఆదివారం భక్తి శ్రద్దలతో మొహరం వేడుకలు నిర్వహిచారు. శేషంపల్లి, గంతిమర్రి, పెనుబోలు, ఆర్ కొత్తపల్లి, గంగంపల్లి, వ రా దా ప ్ర ం ం గ్రామాలలో ఈ వేడుకలు జరుపుకున్నారు. శనివారం రాత్రి పానకాలు స్వామివారికి మోసి చక్కెర చదివింపులు చేయించుకున్నారు. ఆదివారం ఆయా గ్రామాల్లో పీర్ల స్వాములను ఊరేగింపు నిర్వహించి అగ్ని గుండ ప్రవేశం చేశారు. సాయంత్రం పీర్ల స్వాములను ఊరేగింపుగా జలదికి తీసుకెళ్లారు. అన్ని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.

## బాల్యమిత్రుడు కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న బాల్యమిత్రులు దృశ్యం

**కొత్తచెరువు,జులై 30, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొత్తచెరువులోని బిసి కాలనీలో నివాసముంటున్న పంచర్‌షాప్ మహబూబ్ పీరా కుటుంబానికి ఆయన బాల్యమిత్రులు ఆర్థికసాయం అందించారు. ఈ మేరకు ఆదివారం 2006-2007 బ్యాచ్‌కు చెందిన మిత్రులు మృతుడి ఇంటికి వెళ్ళి పరామర్శించి 22,016ల ఆర్థిక సాయంతో పాటు కొంత మేర నిత్యవసర సరుకులను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కెంపుల జనార్ధన్, బాలా, చలపతి, గుంటుపల్లి నాగేంద్ర, రామానంద, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ



నిరుపేదలకు నిత్యవసర వస్తువులు అందిస్తున్న దృశ్యం

**కొత్తచెరువు, జులై 30, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొత్తచెరువు సమీపంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్ళేదారిలో బ్రహ్మంగారి గుడి వద్ద గుడిసెలు వేసుకొని నివాసముంటున్న దాదాపు 35 కుటుంబాల వారికి పుట్టపర్తికి చెందిన ఖిద్మత్ ఎ ఖల్క్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను అందించారు. పుట్టపర్తి పట్టణానికి చెందిన ఉట్కూరు రమేష్ తృతీయ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబం సహకారంతో వీటిని అందజేయడంజరిగిందన్నారు. ఉట్కూరు రమేష్ కుమార్తె చందన, ఆయన బావమరిది కె.రామాంజినేయులు చేతుల మీదుగా వీటినిపంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రవికుమార్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు పెద్ద పీట వేసింది టీడీపీ ప్రభుత్వమే

**- వైసీపీ ప్రభుత్వంలో ఒకరిపైన రాజ్యసభకు పంపించారా - తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలు - 2024లో టీడీపీని గెలిపిస్తే భవిష్యత్తు : మాజీ శాసన మండలి చైర్మన్ షరీఫ్**



మాట్లాడుతున్న మాజీ శాసన మండలి చైర్మన్ షరీఫ్



మాట్లాడుతున్న ముస్లిం మైనార్టీ నేతలు

అనంతపురం అర్బన్, జులై 30 ప్రభాతవార్త

తెలుగుదేశం ప్రభుత్వంలోని ముస్లింలకు పెద్ద పీట వేశారని ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టింది ఒక తెలుగుదేం ప్రభుత్వమేనని 2024లో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే భవిష్యత్తు ఉంటుందని మాజీ శాసన మండలి చైర్మన్ షరీఫ్ పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం నగరంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఘుర్‌ఘుర్‌కు నారా చంద్రబాబు హమారా ముస్లిం మైనార్టీల సదస్సులు నిర్వహించారు. ఈసదస్సుకు శాసనమండలి చైర్మన్ షరీఫ్‌తోపాటు రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీరు, మాజీ ఎమ్మెల్యే చాంద్‌బాషా, మాజీ ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, అనంత పురం మైనార్టీ అధ్యక్షులు సాలార్‌బాషా, గౌస్ మొహిద్దీన్, సైపుద్దీన్, ముక్తియారు, జెఎం. బాషా, మార్కెట్ మహేష్, శివబాల, రాష్ట్ర కార్యదర్శి హసీనా బేగం, బాబాఫక్రుద్దీన్ వలి, టిడిపి నాయ కులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో అంజాద్ బాషాకు ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చినా ఏమీ ప్రయోజనం లేదన్నారు. ముస్లింలకు వైసీపీ ప్రభుత్వం చేసింది ఏమీ లేద న్నారు. వైసీపీ ప్రభుత్వంలో ముస్లింలకు చిన్నచూపు చూశారన్నారు. ముస్లింలకు ఎటువంటి పథకాలు అందలేదన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముస్లింలకు రంజాన్‌తోఫా, సంక్రాంతి తోఫా పథకాలు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. అనంతపురం జిల్లా సైపుల్లా ను రాజ్య సభ సభ్యుడిని చేశారన్నారు. అబ్దుల్ ఘనిని ఎమ్మెల్యే చేశార న్నారు. అత్తార్ చాంద్ బాషాను ప్రభు త్వ విప్‌గా చేశారన్నారు. మొట్టమొదటి సారిగా దూదేకుల కులానికి చెందిన చమన్‌సాబ్‌ను జడ్పీ చైర్మన్‌గా చేసిన ఘనత టీడీపీకే దక్కిందన్నారు. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా ముస్లిం మైనార్టీలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన ఘనత టీడీపీకే దక్కిందన్నారు. మాజీ ఎమ్మెల్యే వైకుంఠంప్రభాకర్ చౌదరి మాట్లాడారు. ముస్లిం మైనార్టీలు అందరూ కలిసి 2024 లో తెలుగుదేశం పార్టీని గెలిపిం చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొండగుట్టల ప్రాంతాల్లో జగన్న ఇళ్లు.. ఒక్క ఇటుక కూడా వెయ్యలేని అసమర్థత ప్రభుత్వం ఎక్కడ చూసినా పిచచ మొక్కలు కంపి చెట్లు..

**- మౌలిక వసతులు కల్పించలేని దౌర్భాగ్య ప్రభుత్వం - ముళ్ల పొదల్లో ఎలా జీవిస్తారు సీఎం.. - పవన్ కళ్యాణ్ ద్వారానే పేదల సొంతింటి కల సాకారం - జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి వరుణ్**

అనంతపురం అర్బన్, జులై 30 ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ సూచనలు మేరకు అనంతపురం జిల్లా, రాప్తాడు నియోజకవర్గంలోని కురగుంట గ్రామం వద్ద ఉన్న జగనన్న ఇళ్లను పరిశీలిం చారు. అనంతరం జనసేన సోషల్ మీడియా ద్వారా వారు మాట్లాడుతూ.. పేదల సొంతింటి కల సాకారం చేస్తానని నమ్మబలికి అధికారంలోకి వచిచన వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పదవీకాలం పూర్తయిన ఇంతవరకు పేదల సొంతింటి కలను సాకారం చెయ్యలేని అసమర్థ ముఖ్యమంత్రిగా నిలిచిపో యారని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్ టిసి.వరుణ్ అన్నారు. లక్షలాది గృహాలు నిర్మించి లబ్దిదారులకు ఇచ్చావో శ్వేత పత్రం విడుల చేసే దైర్యం మీకు ఉందా అని టిసి.వరుణ్ ప్రశ్నించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు వారి కార్యకర్తలకు అక్కడక్కడ లబ్ది చేకూర్చడం తప్ప సామాన్య ప్రజలకు ఈ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఇన్‌చార్జ్ సాకే పవన్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు కిరన్‌కుమార్, జయమ్మ, అవుకు విజయ్ కుమార్, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి, ఆదినారాయణ, నగర కార్యదర్శిలు విశ్వనాథ్, అంజి, వద్దే వెంకటేష్, నగర సంయుక్త కార్యదర్శులు అవుకు అశోక్, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్, మరియు నాయకులు విశ్వనాథ్, వీర మహిళలు దాసరి సరిత తదితరులు పాల్గొన్నారు.



జగనన్న ఇళ్ల వద్ద నిరసన తెలియజేస్తున్న జనసేన నాయకులు

## గాజుల ఆదెన్నను కలిసిన దండు శ్రీనివాసులు

శింగనమల,
జులై 30 ప్రభాతవార్త



గాజుల ఆదెన్నకు పూల బొకేను అందిస్తున్న దండు శ్రీనివాసులు

టీడీపీ పరిశోధన సమాచార కమిటీలో స్థానం దక్కిన గాజుల ఆదెన్నను ఆదివారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ బలిజ కులస్తులు గాజుల ఆదెన్నకు సమాచార పరిశోధన కమిటీలో స్థానం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత నందమూరి తారక రామారావు అప్పట్లోనే బలిజలను గుర్తించి రామకృష్ణకు అనంతపురం ఎమ్మెల్యే టికెట్టు ఇవ్వడం జరిగిందని, రాయదుర్గంకు బండి ఉలకుంటప్పకు అవకాశం ఇచ్చే ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారని అనంతరం చంద్రబా బునాయుడు కూడా అనంతపురం అర్బన్‌లో రెండు సార్లు ఎమ్మెల్యే టికెట్టు ఇవ్వడం జరిగిందన్నారు. కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఎంతో మంది బలిజలు ఆర్థికంగా ఎదుగుదలకు చంద్రబాబు కృషి చేశారన్నారు. తెలుగుదేశం పార్టీలోనే బలిజలకు సముచిత స్థానం దక్కుతుందన్నారు. ఆయన వెంట ఎమ్మెల్యే కృష్ణ, దాసరి గంగాధర్, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, ప్రసాద్‌నాయక్, రంగస్వామి, సతీష్‌రాయల్, సోము తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆలూరు సాంబశివారెడ్డి పర్యటన

శింగనమల, జులై 30 ప్రభాతవార్త



ఆలూరు సాంబశివారెడ్డి

నేడు మండలంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి పర్యటించ నున్నారు. ఉదయం 11 గంటలకు మండల కేంద్రం లోని రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించి, మధ్యా హ్నాం 12 గంటలకు మండల కేంద్రంలోని ఆకులేడు గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నాం 1 గం టకు లోలూరు గ్రామంలో గ్రామ సచివాలయాన్ని ప్రారంభించనున్నారు.

## గోవింద భజన కమిటీ వారిచే గోసేవ

అనంతపురం కల్చరల్,
జులై 30 ప్రభాతవార్త



గోపూజ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం నగరంలోని కలెక్టరేట్ కార్యాలయం వద్ద వున్న ఇస్కాన్ గోశాలలో గోవిందభజన కమిటీ సభ్యులచే ఆవులకు గోసేవ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గోవులకు ఆకుకూరలు సమర్పించారు. మన భారతీయ సంస్కృతి ప్రకారం ఆవులో సర్వదేవతలు వుంటారని చెబుతారు. గోసేవనే గోవిందుని సేవ అని నమ్మి వీలు వున్నప్పుడు గోవింద భజన కమిటీ సభ్యులు ఈ మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈరంటి రమణ, రాజ రాఘవేంద్ర, సరిపూటి రమేష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే బలిజల అభివృద్ధి

**- అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి**

శింగనమల, జులై 30 ప్రభాతవార్త



డేగల కృష్ణమూర్తి

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా బలిజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని, అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ.. కాపు సామాజిక వర్గానికి తెలుగుదేశం పార్టీలో పరిశోధన, సమాచార కమిటీలో స్థానం కల్పించినందుకు నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో ప్రత్యేకంగా కాపు సామాజిక వర్గానికి జిల్లాలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్నకు తెలుగుదేశం పార్టీ అత్యుత్తమమైన పరిశోధన, సమాచార కమిటీలో స్థానం కల్పించినందుకు నారా చంద్రబాబునాయుడుకి, నారా లోకేష్‌కు అచ్చెంనా యుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కాపు సామాజిక వర్గంకు పెద్దపీట వేస్తున్నారని, కావున 2024 ఎన్నికల్లో కాపు లందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపి నారా చంద్రబాబు నాయుడుని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేద్దామన్నారు.

## ప్రశాంతంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల బదిలీలు

అనంతపురం న్యూటౌన్,
జులై 30 ప్రభాతవార్త



ఉత్తర్వులు అందజేస్తున్న డీఈఓ, ఏపిసి ఎం.సాయిరామ్

ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష పరిధిలో పని చేస్తున్న ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, అకౌంటెంట్లు, సిఆర్‌పిల బదిలీల కౌన్సిలింగ్ ఆదివారం స్థానిక సమగ్ర శిక్ష కార్యాయలంలో డీఈఓ, ఏపిసి ఎం.సాయిరామ్ ఆధ్వర్యంలో ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా స్థాయి కమిటీ హాజరుగా సీనియారిటీ ప్రకారంగా అభ్యర్థులు ఖాళీ స్థానాలను ఎంపిక చేసుకున్నారు. మొత్తం 47 మంది దరఖాస్తు చేసుకోగా 44 మంది కౌన్సిలింగ్‌కు హాజరయ్యారు. అందులో 33 మంది ఖాళీలను ఎంపిక చేసుకోగా.. మిగిలిన 11 మంది తాము ఉన్న స్థానంలోనే కొనసాగేందుకు అంగీకరించారు. ఇందులో సిఆర్‌పిలు 26 మంది, మిగతా సిబ్బంది 7 గురు బదిలీ పొందారు. బదిలీ పొందిన వారికి వెంటనే బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు.

## నాలుగేళ్ల వైకాపా ప్రభుత్వంలో ఏం చేశారో చెప్పండి.. హరికథ వినిపిస్తున్నారు



సింగనగుట్ట దగ్గర గత తేదేపా ప్రభుత్వం హయాంలో జీడిపల్లి రిజర్వాయర్ రెండవ లిఫ్ట్ దగ్గర ఆగిపోయిన పనులను పరిశీలిస్తున్న దృశ్యం

**(మొదటి పేజీ తరువాయి )** వారు మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాజెక్టులకు సీఎం జగన్ ఒక గ్రహంలా పట్టుకున్నారని విమర్శించారు. నాలుగేళ్ల లో కనీసం ఒక్క అడుగు కూడా పని చేయకుండా కేవలం మాటలకే పరిమిత మయ్యారని ఆరోపించారు. టిడిపి హయాంలో పనులు కేటాయించడమే కాకుండా భూ సేకరణ చాలా వరకు పూర్తి చేసినట్లు వివరించారు. అలాగే కొంత మంది రైతులకు పరిహారం కూడా చెల్లించామని అన్నారు. ఇంకా చాలా మందికి పరిహారం చెల్లించాల్సి ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రజలకు తెలియజేయడానికే తమ అధినేతచంద్రబాబు నాయుడు వస్తున్నారని ఈ పర్యటనను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## జనసేన మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేత కొక్కంటి క్రాస్ జట్టు

తనకల్లు, జూలై 30, ప్రభాతవార్త:



బహుమతులు అందుకుంటున్న విజేతలు

తనకల్లు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జనసేన పార్టీ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా కొక్కంటి క్రాస్ టీం నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో తనకల్లు షామీర్ లెవెన్స్ టీమ్ మీద 8 వికెట్ల తేడాతో గెలిచింది. మొదట బ్యా టింగ్ చేసిన తనకల్లు జట్టు 92 పరుగులు చేయగా కొక్కంటి క్రాస్ జట్టు 10ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి ఛేదించింది. ఆర్గనైజర్ యం.యోగి ఆధ్వర్య ంలో జరిగిన ఈ టోర్నమెంట్‌కి ముఖ్య అతిథిగా తనకల్లు మండల వాసి డెమోక్రటిక్ ఛానల్ ఫౌండర్ మనదేశం పార్టీ అధినేత కొండా చంద్రమోహన్ విచ్చేసి విజేతలకు రూ. 25వేల నగదును, రన్నర్స్‌కు రూ. 15వేల నగదుతో పాటు ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని పిల్లలకు ఏదైనా కార్పోరేట్ పాఠశాలలో ఉచితంగా చదువు మరియు అనారోగ్య సమస్యలు ఉంటే ఉచితంగా వైద్యం చేయించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలియాజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రాలు శ్రీలక్ష్మీప్రసన్న, అమర్, చందు, హర్ష,నవీన్, సాయిలు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

**- మీడియా సమావేశంలో కందికుంట వెంకట ప్రసాద్**

కదిరి, జులై 30 ప్రభాతవార్త



మాట్లాడుతున్న కందికుంట వెంకట ప్రసాద్

నియోజకవర్గంలో ఆగస్టు 3న తెలుగుదేశం పార్టీ అధినేతనారా చంద్రబా బునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలుగుదేశంపార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పెన్నా-2 వంశధార పేరుతో చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా జిల్లాలో ఆగస్టు 3న గొల్లపల్లి రిజర్వాయర్ పరిశీలన అనంతరం గోరంట్ల మీదుగా కదిరి నియోజకవర్గంలోని ముత్యాలచెరువు వద్దకు 6 గంటలకు చేరుకుంటారని ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశంపార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. 3వ తేది ముత్యాల చెరువు నుంచి అల్లిపురం తాండా, హిందూపురం క్రాస్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, జివి మాన్ సర్కిల్‌ల మీదుగా నల్లచెరువు, తనలకల్లు మండలాల మీదుగా కొక్కంటి క్రాస్‌లోని సుబ్బారెడ్డి ఫంక్షన్ హాల్ వరకు రోడ్‌షో సాగుతుందని అనంతరం ఫంక్షన్ హాల్‌లో బస చేస్తారన్నారు. 4వ తేది ఉదయం కొక్కంటి క్రాస్ నుంచి చీకటి మానేపల్లి మీదుగా అన్నమయ్య జిల్లాలోకి చంద్రబాబు ప్రవేశిస్తారన్నారు.

# మాజీ మంత్రి పల్లె ఆధ్వర్యంలో టిడిపి మహాశక్తి కరపత్రాలు విడుదల



బస్టాండ్‌లో కరపత్రాలను విడుదల చేస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

అమడగూరు, జులై 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ఆదివారం పుట్టపర్తి టిడిపి ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి మహాశక్తి కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మండలంలోని చెర్లోపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తల్లికి వందనం పథకం ద్వారా ఇంటిలో ఎంత మంది చదువుతున్న వారికి ప్రతి ఏటా 15 వేల రూపాయలు, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు శ్రీనిధి కింద నెలకు 1500 రూపాయలు, దీపం పథకం పేరుతో ప్రతి ఇంటికి సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, బిసిలకు ప్రత్యేక చట్టం, యువగళం పథకం ద్వారా యువతకు 20 లక్షల ఉద్యోగాలు, యువగళం నిధి కింద నిరుద్యోగ యువతకు నెలకు 3 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుం దన్నారు. అన్నదాతకు 20 వేల రూపాయల ఆర్థికసాయం, ప్రతి ఇంటికి మం చినీరు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తామని అంతేకాకుండా పథకా లను ప్రవేశపెట్టి ఆంధ్రప్రదేశ్‌ను నవ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్న రాష్ట్ర భవిష్యత్తును మార్చాలన్నా కేవలం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు వల్లే సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ, పార్టీ సీనియర్ నాయకులు రాజా రెడ్డి, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, నియోజకవర్గం ఐటి డిపి అధ్యక్షులు కొత్తపల్లి ఉపాధ్యక్షులు అరవింద్, ఆర్గనై జింగ్ సెక్రటరీ జశ్వంత్, మీసం అంజి, వెంకటనాయుడు, రమణ, జయప్ర కాష్, తెలుగుయువత కృష్ణారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు రాజు, భాస్కర్‌రెడ్డి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్, మైనార్టీ అధ్యక్షులు రహంతుల్లా, గ్రామ కమిటీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసిన అయూబ్‌బాష

తాడిపత్రిఅర్బన్,
జులై 30 ప్రభాతవార్త



కాలవ శ్రీనివాసులుకు రాజీనామా పత్రం అందచేస్తున్న అయూబ్‌బాష

తాడిపత్రి పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ అయూబ్‌బాష తెలు గుదేశం పార్టీకి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని జిల్లా కేంద్రంలో టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీని వాసులుకు అందచేశారు. ఈ సం దర్భంగా ఆయూబ్‌బాష మాట్లా డుతూ తెలుగుదేశంపార్టీలో తనకు గుర్తింపు లభించడంలేదన్నారు. పార్టీ కోసం కష్టపడినా ఫలితం లేకపోయిందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా పనిచేశానన్నారు. కనీసం తనకు విలువ కూడా లేకుండా పోయిందన్నారు. దీంతో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## భక్తి శ్రద్ధలతో మొహరం వేడుకలు

యల్లనూరు, జూలై 30 ప్రభాతవార్త



పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

మండలంలోని తిరుమలాపురం గ్రామంలో ఆదివారం మొహరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పీర్లను వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి మేళతాళాల మధ్య ఊరేగిం చారు. భక్తులు వేడుకల్లో పాల్గొని చక్కెర చదివించి మొకు ్కలు తీర్చుకు న్నారు. కుల మతాలకు అతీతంగా మొ హరం వేడుకలను సర్పంచు రామాంజులరెడ్డి, గ్రామస్తులు కలిసి భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సా యం త్రం జలది కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో వేడుకలు ముగిశాయి.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

యాడికి, జూలై 30
ప్రభాతవార్త



అపూర్వ సమ్మేళనం దృశ్యం

మండలంలోని రాయల చెరువు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం 1995-96 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం నిర్వహిం చారు. ఉదయం పాఠశాల ఆవరణలో శ్రీసరస్వతిదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి గురువులను ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థి దశలో తాము అనుభవించిన తీపి, చేదు జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరు తమ కుటుంబ సభ్యుల వివరాలు, తాను నిర్వహిస్తున్న ఉద్యోగం, తదితర వివరాలను తెలియచేశారు. అనంతరం సమాజంలో సామాజిక సేవలు నిర్వహిస్తున్న వారిని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్య క్రమం నిర్వహణకు శంకరయ్య, సుబహాన్, డ్రైవర్ రమేష్, బాష, శారద, సుజాత, బీనారాణిలు కీలకంగా వ్యవహించారు. ఈ కార్యక్రమంలో గురువులు నాగరాజుశర్మ, రవికుమార్‌రెడ్డి, ఓబులేసు, రమేషు, సుబ్రమణ్యం, జయదీవెనమ్మ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యావేత్త భారతికి ఘన సన్మానం

యాడికి, జూలై 30 ప్రభాతవార్త



భారతి కుటుంబసభ్యులను సత్కరిస్తున్న దృశ్యం

మండలంలోని రాయలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల అపూ ర్వ సమ్మేళనం కార్య క్రమంలో పాల్గొ న్న విద్యావేత్త భారతిని ఘనంగా సన్మానించారు. శింగనమల మండలం నాగులగుడ్డం గ్రామానికి చెందిన భారతి కడు పేదరికం అను భవిస్తూ మరోవైపు కూలి పనులు చేసుకుం టూ సామాన్యురాలిగా సంసార బాధ్యతలు నిర్వర్తిస్తూ భర్త ప్రోత్సాహంతో విద్యను అభ్యసిస్తూ పిహెచ్‌డి డాక్టరేట్ సాధించిన వైనాన్ని రాయ లచెరువుకు చెందిన 1995-96 పూర్వ విద్యార్థులు కొనియాడారు. ఆమె కుటుంబసభ్యులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి అనంతపురంకు బదిలీ

యాడికి, జూలై 30 ప్రభాతవార్త

యాడికి పోలీసుస్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న గురుప్రసాద్‌రెడ్డి అనంతపురం 3వ పట్టణ పోలీసుస్టేషన్‌కు బదిలీ అయినట్లు ఉన్నతాధికారులు తెలిపారు. అనంతపురం గ్రామీణ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న నబీరసూల్‌ను యాడికి పోలీసుస్టేషన్‌కు బదిలీ చేసినట్లు ఉన్నతాధికారులు తెలిపారు.

## వివక్షతకు తావు లేకుండా సంక్షేమ పథకాలు

**గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి**

కదిరి, జులై 30
ప్రభాతవార్త



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న వైకాపా నాయకులు

వివక్షతకు తావు లేకుండా అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని ఎమ్మెల్యే డా. వి వి. సి ద్దా రె డ్డి పేర్కొన్నారు. ఆదివారం రూర ల్ మండల పరిధిలోని చవిటి తాండా, చిగురుమాను తాండ, నల్లగుట్ల తాండాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజా సమస్యలు అడిగి అనంతరం ప్రభుత్వం ముద్రించిన సంక్షేమ కరపత్రికలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైఎస్ జగన్ సుదీర్ఘ పాదయా త్రలో ప్రజలకు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత తూచా తప్పకుండా అమలు పరుస్తున్నారన్నారు. అర్హతే ప్రామాణికంగా లబ్దిదారులకు సంక్షేమ పథకాలను అందజేస్తున్నారన్నారు. వార్డు, గ్రామ సచివాలయ వ్యవస్థలను తీసుకొచ్చి వాలెంటరీ వ్యవస్థ ద్వారా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కారం అయ్యే విధంగా చొరవ తీసకుం టున్నామన్నారు. గతంలో ఏనాడూ లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

యాడికి, జూలై 30 ప్రభాతవార్త

మండలంలోని పుప్పాల గ్రామ సమీపంలో ఆదివారం అనంతపురం పట్టణానికి చెందిన వ్యాపారి మన్నీల గోపాల్ (50) ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు అనంతపురం పట్టణానికి చెందిన ఓబులేసు కుమారుడు గోపాల్ బొప్పాయి వ్యాపారం చేస్తూ రైతుల నుండి బొప్పాయిని కొనుగోలు చేసి అనంతపురం పట్టణానికి తరలిస్తూ వుండేవాడు, ఆదివారం గ్రామాల్లో తిరుగుతూ అనంతపురం నుండి వెంగన్నపల్లి గ్రామానికి బయలుదేరగా పుప్పాల - వెంగన్నపల్లి రహదారి వద్ద గల మలుపులో అదుపుతప్పి రోడ్డుపై నుండి వంకలో పడిపోవడంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు స్వీకరించినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు.

## రజక ప్రథమ మహాసభనలు విజయవంతం చేయండి

అమడగూరు, జూలై 30
ప్రభాతవార్త



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం లోని శ్రీసాయిఆరామంలో ఆగస్టు 13వతేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న రజక ప్రథమ మహాసభలను విజయ వంతం చేయాలని మండల రజక నాయకులు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి పోస్టర్లను ఆదివారం మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ పాఠశాల ఆవరణలో విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రజకులను ఎస్‌సి జాబితాలో చేర్చాలని ఎన్నో ఉద్య మాలు చేస్తున్నామని దేశంలో 29 రాష్ట్రాలు వుండగా అందులో 17 రాష్ట్రాల్లో ఎస్‌సిలుగా వున్నా రని గతంలో ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబునాయుడు అప్పటి గవర్నర్ నరసింహన్‌తో రజకులను ఎస్‌సి జాబితాలో చేర్చే విధంగా ఆమోదించి కేంద్రానికి పంపుతామన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రజకులను ఎస్‌సి జాబితాలో చేర్చాలని కోరగా ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం చేస్తామని మాట ఇచ్చా రన్నారు. ఈ కార్యక్రమంలో గోర ంట్ల రమణ, రామకృష్ణ, పి.శ్రీనివా సులు, పి.నరసింహామూర్తి, పి.రమేష్, నంజప్ప, ఎం.నాగ రాజు, ఆది, సి.నాగ రాజు, తదితర రజక నాయకులు పాల్గొన్నారు.

## వడ్డెర్ల అభివృద్ధి కోసం నిరంతరం కృషి

అమడగూరు, జూలై 30
ప్రభాతవార్త



శ్రీచౌడేశ్వరిదేవి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

వడ్డెర్ల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని అనంతపురం ఉమ్మడి జిల్లా వడ్డెర్ల సంఘం అధ్యక్షులు మల్లెల జయరాం పేర్కొన్నారు. ఆదివా రం ఆయన మండలంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరి దేవాలయం, ఏ.కొత్తపల్లి అభయాంజనేయస్వామి దేవాలయంలో పేరవాండ్లపల్లి గంగమ్మ దేవాలయం, గాజులపల్లి దుర గమ్మ దేవాలయం, వడ్డిపల్లి సత్యమ్మ దేవాలయాలను సందర్శించి పది వేల రూపాయలను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వడ్డెర్ల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసి వారి కోసం పోరాడుతా మన్నా రు. రాబోవు ఎన్నికల్లో వడ్డెర్లకు పుట్టపర్తి నియోజకవర్గం సీటు కేటాయిస్తే పోటీ చేస్తామన్నారు. అనం తరం ఆయా గ్రామాల్లోని ఓటర్లను కలిసి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం అధ్యక్షులు కిష్టప్ప, మాజీ ఎంపిపి రామచంద్ర, తిరుపాల్, టైలర్ జయరాం, శ్రీరాములు, డాక్టర్ నాగ రాజు, బొట్టు సుధాకర, రామచంద్ర, శివరాం, లక్ష్మి నారాయణ, రామప్ప, గంగులప్పా, నాగముని, రమణ, సీనియర్ నాయ కుడు అంగడి అమర, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

**- ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర నాథ్**

కదిరి, జులై 30 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర నాథ్

ఆగస్టు నెల రెండవ వారంలో హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగల విశ్వరూప మహా సభను పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్, పేర్కొన్నారు. ఆదివారం పట్టణం లోని మాదిగ ఉద్యోగుల సమాఖ్య కార్యాయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మాదిగ ఉపకు లాల ప్రజలు, విద్యార్థులు, మేధావులు పెద్ద ఎత్తున తరలివచ్చి మాదిగల విశ్వరూప మహా సభను జయప్రదం చేయాలని కరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, ఆదినారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అపద్దాల ప్రజా ప్రతినిధులకు బుద్ది చెప్పాలి

**- జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బైరవ ప్రసాద్**

కదిరి, జులై 30 ప్రభాతవార్త



నిరసన వ్యక్తం చేస్తున్న జనసేన పార్టీ నాయకులు

ప్రజా సమస్యలను గాలికి వదిలేసి అడుగడుగునా అపద్దాలు చెబుతున్న ప్రజా ప్రతినిధులకు బుద్ది చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బౌరవ ప్రసాద్ తెలిపారు. ఆదివారం రూరల్ మండల పరిధిలోని గట్లు వద్ద ఉన్న జగనన్న కాలనీని వారు సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో బైరవ ప్రసాద్ మాట్లాడుతూ.. అపద్దాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజలను నిండా ముంచేశారని ఆరోపణలు గుప్పించారు. నవరత్నాల్లో ఒక రత్నమైన జగననన కాలనీలను నిట్టనిలువున ముంచేశారని ,తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాలనీలో మౌలిక సదుపాయలు కల్పించడంలో పూర్తి స్థాయిలో వైఫల్యంచెందారన్నారు. జగనన్న కాలనీల్లో ఎమ్మెల్యేలు, మంత్రులు పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకుంటే బాగుంటుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ఎలక్షన్ కమిషన్ కన్వీనర్‌గా గోవర్దన్

కదిరి, జులై 30 ప్రభాతవార్త



నియామక పత్రం అంద జేస్తున్న వజ్రభాస్కర్‌రెడ్డి

బిజెపి జిల్లా ఎలక్షన్ కమిషన్ కన్వీనర్‌గా గోవర్దన్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు వజ్రభాస్కర్‌రెడ్డి తెలుపుతూ ఆదివారం గోవర్దన్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోవర్దన్ మాట్లాడుతూ.. తన ఎంపికకు సహకరించిన బిజెపి రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలుతెలిపారు. బిజెపి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

04ATP30_04ATP30.qxd 30-07-2023 PM 11:03 Page 1



# వెంకటగారిపల్లి సత్రం వద్ద పీర్ల భేరి

## భారీగా తరలివచ్చిన భక్తులు - జలధితో ముగిసిన వేడుకలు



వెంకటగారిపల్లి సత్రం వద్ద భేరీ తీసుకుంటున్న వివిధ గ్రామాల పీర్లు



బేరీలకు విచ్చేసిన పీర్లు



మాల్యవంతంలో ఊరేగుతున్న పెద్ద ఖాసీంస్వామి

బత్తలపల్లి, జులై 30 ప్రభాతవార్త

హిందూ, ముస్లింలు ఐకమత్యంతో జరుపుకునే మొహరం వేడు కలలో భాగంగా ఆదివారం వెంకటగారిపల్లి సత్రం వద్ద జరిగిన భేరి కార్యక్రమానికి పలు గ్రామాలకు చెందిన పీర్లు తరలి వచ్చాయి. దీంతో ఆ ప్రాంతమంతా భక్తులతో నిండిపోయింది. మొహర వేడుకలలో చివరిరోజైన ఆదివారం మండలంలోని వెంకటగారిపల్లి, లింగారెడ్డి పల్లి, అనంతసాగరం, మాల్యవంతం గ్రామాలకు చెందిన పీర్లు వెంకటగారి పల్లి సత్రం వద్దకు చేరు కుని బేరి తీసుకున్నాయి. వేలాధిగా తరలివచ్చిన భక్తులు బెల్లం వుండలను పీర్లపైకి విసిరి తమ మొక్కులు తీర్చుకున్నారు. గ్రామాల వారీగా పీర్లు బేరి తీసుకుంటుండగా ఆయా గ్రామాల వారు ఈలలు, కేకలు వేస్తూ ఆనందం వెలిబుచ్చారు. యువకులు, చిన్నా, పెద్ద, ఆడ,మగ అనే తేడా లేకుండా అలా వ్ తొక్కుతూ సంభ రాలు చేసుకున్నారు. హిందూ, ముస్లింలు ఒకరి నొ కర ఆలింగనం చేసు కుని సంతోషం వ్యక్తం చేశారు. అంతకు ముం దు ఆయా గ్రా మాలలో తెల్లవారు జామునే ఇం టింటికి పీర్లు వెళ్లగా చక్కెర చదివి ంపులు చేయించారు. పురవీ ధులలో ఊరేగించారు. బేరీ అనంతరం ఎవరి గ్రామాలకు ఆయా పీర్లు తరలివెళ్లాయి. బేరీ అనంతరం గ్రామాలకు పీర్లు వెళ్లగా గుండం దగ్గర జంతుబలులు గావిం చారు. సాయ ంత్రం విషాద వద నా లతో ఊరేగింపుగా పీర్ల ను జలధి కార్య క్రమా నికి సాగనంపారు. చివ రకు ఆల్‌బిదా యే, ఏక్ హుసేనే అనే విషాద గీతం ఆలపించుకుంటూ మూటగా చుట్టిన పీర్లను మకాన్ వద్దకు తీసుకువచ్చారు. గత 11 రోజులుగా మకాన్ ముందు మం డుతున్న అగ్నిగుండాలను మట్టితో కప్పివేశారు. గుండం వద్ద వున్న మట్టిని ముఖాలకు పూసుకు న్నారు. ఆయా గ్రామాలలోని ప్రజలు ఐకమత్యంతో ఎటు వంటి గొడవలు జరగకుండా పీర్ల పండుగను జరుప ుకోవడ ంతో పోలీసులు ఊపిరి పీల్చు కున్నారు. మొహరం వేడుకలకు ఎస్ఐ శ్రీహర్ష తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.



పోట్లమర్రిలో జలధికి ఊరేగింపుగా వెళుతున్న పీర్లు

# సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం - మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తిటౌన్, జులై 30, ప్రభాతవార్త

పేద, మధ్య తరగతి వారి సమస్యలు పరిష్కరించడంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలి పారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ విశ్వబ్రాహ్మణుల సం ఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, టిడిపి ప్రభుత్వంలో ఆదరణ పథకం ద్వారా పనిముట్లు పంపిణీతో పాటు విరివిగా రుణాలు అందించడంజ రిగిం దన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నర యేళ్ల గడ చినా చేతి వృత్తుల వారిని పూర్తిగా విస్మరించిందని, దీంతో చేతి వృత్తుల స్వర్ణకారులకు ఆదరణ కరువైందన్నారు. ఈ ప్రభుత్వం అరాచకాలు, దౌర్జ న్యాలు, భూ కబ్జాలు, ఇసుక మట్టి దోపిడిలతో ప్రజలు విసిగిపోయా రన్నా రు. వైసిపి అధికారంలోకి వస్తే చేతి వృత్తుల వారి అభివృద్ధి, సంక్షే మానికి కృషి చేస్తామన్నారు. ఆ సం ఘం జిల్లా అధ్యక్షులు దంకనాచారి మా ట్లాడు తూ, విశ్వబ్రాహ్మణుల సమ స్యలపై పనిచేస్తున్నామని, 2024 ఎన్నికలలో టిడిపి విజయానికి కృషి చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ సూర్యనా రాయణ, బిసి సెల్ అధ్యక్షులు రంగయ్య, నాయకులు ఆనందాచారి, రామాంజినేయులు, గురుప్రసాద్, ఆచారి తదితరులు పాల్గొన్నారు.



విశ్వబ్రాహ్మణులతో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

# 11 మంది ఎస్ఐల బదిలీలు

అనంతపురం ప్రతినిధి, జులై 30, ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్న 11 మంది ఎస్ఐలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. బుక్కరాయసముద్రంలో పని చేస్తున్న పి.వెంకటేశ్వర్లను అనం తపురం ఒన్‌టౌన్‌కు, అనంతపురం టుటౌన్‌లో పని చేస్తున్న డి.శ్రీనివా సులును బుక్కరాయసముద్రంకు, అనంతపురం ఒన్‌టౌన్‌లో పని చేస్తున్న ఎస్.గౌస్‌బాషాను డిఎస్‌బికి, టి.తిప్పయ్యను విడపనకల్లుకు, విఆర్‌లో ఉన్న జావీద్‌బాషాన అనంతపురం టుటౌన్‌కు, విఆర్‌లో ఉన్న రాఘవేంద్రరెడ్డికి అనంతపురం టుటౌన్‌కు, అనంతపురం టుటౌన్‌లో పని చేస్తున్న అల్లాబ కాష్‌ను డిఎస్‌బి అనంతపురానికి, అనంతపురం టుటౌన్‌లో పని చేస్తున్న జయరామ్ నాయక్‌ను అనంతపురం ట్రాఫిక్‌కు, యాడికిలో పని చేస్తున్న గురుప్రసాద్‌రెడ్డిని అనంతపురం త్రీటౌన్‌కు, అనంతపురం రూరల్‌లో పని చేస్తున్న నబి రసూల్‌ను యాడికికి, విఆర్‌లో ఉన్న అంజాద్ అలీని అనం తపురం ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్లకు బదిలీ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశా రు. ప్రస్తుతం పని చేస్తున్న ప్రాంతాలలో తక్షణమే రిలీవ్ చేసి నియమించిన కొత్త ప్రాంతాల్లో రిపోర్టు చేయాలని సూచించారు.

# మహిళల చైతన్యం కోసం నారీ శక్తి సమ్మేళనం



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్, జులై 30 ప్రభాతవార్త

సమాజంలో నేడు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషిం చడానికి భారతదేశ ంలో స్త్రీలు ఎదుర్కొంటున్న వివక్ష నుండి బయటపడేలా వారిని చైతన్య వంతులుగా చేయడం కోసం నారీ శక్తి సమ్మేళనాలు నిర్వహి స్తున్నట్లు లలిత కళాపరిషత్ కార్యదర్శి, న్యాయవాది పద్మజ పేర్కొన్నారు. వివేకానంద యోగా కేంద్రంలో ఆదివారం జరిగిన నారీశక్తి సమ్మేళనం కార్యక్రమం బ్రోచర్ ఆవిష్కరణకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీ య స్త్రీలల్లో కనుమరుగవుతున్న భారతీయ చింతనను పెంపొందించడం వ్యక్తి కుటుంబ సమాజ నిర్మాణంలో నాయకత్వ పట్టిన నిర్ణయ సామర్థ్యం పెంపొ ందించి వారిని సర్వశక్తిమంతులు స్వతంత్రులుగా తీర్చిదిద్దడం సమ్మేళనం యొక్క ముఖ్యఉద్దేశ్యమన్నారు. సమ్మేళనం జిల్లా సంయోజక లక్ష్మి మాట్లాడుతూ అన్ని రంగాల మహిళలను సమన్వయం చేస్తూ దేశాభివృద్ధిలో మహిళా భాగస్వామ్యాన్ని పెంచే దిశగా నారీ శక్తి సమ్మేళనం నవంబర్ మాసంలో జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వాసవి మహిళా మండలి మాజీ అధ్యక్షురాలు పద్మలత, నారీ సమ్మే ళనం నిర్వాహక కమిటీ సభ్యులు హేమంతి ప్రభావతి, కళ్యాణి, కె.శ్రీదేవి, రమామణి, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి డీజిల్‌షెడ్‌లో డిఆర్ఎం తనిఖీలు

గుత్తి,

జూలై 30 ప్రభాతవార్త

గుతి రైల్వేడీజిల్‌షెడ్‌ను ఆది వారం నూతనంగా గుంత కల్లు డివిజనల్ మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన మనీష్ అగర్వాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన షెడ్డుతో పాటు పలు విభాగాలను పరిశీలించారు. అదేవిధంగా 49450 యాప్‌కో టెక్నో ఇంజన్‌ను ఆయన పరిశీలి ంచారు. అనంతరం ప్రాంగణం లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎడిఆర్ఎం సుధాకర్, సీనియర్ డిఎఫ్ఒ ప్రదీప్, సీనియర్ డిపిఒ చౌహాన్, స్థానిక సీనియర్ డిఎంఇ రమేష్, డిఎంఇ ప్రమోద్, సంబంధిత విభాగాల అధికారులు, కార్మిక సంఘాల నేత లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయన సూపర్‌వైజర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.



డీజిల్‌షెడ్‌లో డిఆర్ఎం తనిఖీ చేస్తున్న దృశ్యం

# ఉచిత ఊపిరితిత్తుల మెగా వైద్యశిబిరం

నార్పల రూరల్,

జూలై 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీతిక్క య్యస్వామి ఆలయం ఆవరణ లో ఆదివారం అనంత పురంకు చెందిన శాన్విక చెస్ట్, అలర్జీ కేర్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ ఊపిరితిత్తుల వైద్యని పుణులు డాక్టర్ కోనా మురళీ ధర్‌రెడ్డి ఉచిత ఊపిరితిత్తుల వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా హాజరైన వారికి బిపి, షుగర్, ఊపిరితిత్తుల సామర్థ్య పరీక్ష (పిఎఫ్‌టి) ఉచి తంగా చేయడంతో పాటు ఆస్తమా, అలర్జీ, పొగతాగడం వల్ల వచ్చే ఊపి రితి త్తుల సమస్యలు, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్, క్యాన్సర్ వంటి సమస్యలై అవగా హన కల్పించారు. ఈ కార ్యక్రమానికి సీని యర్ ఫిజీషియన్ డాక్టర్ చంద్ర మౌళి ముఖ్యఅతిథిగా హాజరై వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భ ంగా డాక్టర్ కోనా మురళీధర్‌రెడ్డి, డాక్టర్ చంద్రమౌళిలను శ్రీతిక్కయ్యస్వామి ఆలయం వ్యవస్థాపకులు కీ॥శే॥శేషయ్యస్వామి సతీమణి రత్నమ్మ సత్క రించడం జరిగింది. శిబిరానికి హాజరైన దాదాపు 120మందికి వైద్యప రీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా ఇన్‌హేలర్, మందులు అందచే శారు. ఈ కార్య క్రమంలో శ్రీతిక్కయ్యస్వామి ఆలయ కమిటీ సభ్యులు సుబ్బ య్య, ప్రతాప్‌చౌదరి, మునిరెడ్డి, గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

# ఇన్‌కం ట్యాక్స్ సమస్యలపై పార్లమెంట్‌లో ప్రస్తావించండి

అనంతపురం న్యూటౌన్,

జులై 30 ప్రభాతవార్త

వైఎస్ఆర్ సిపి రాజ్యసభ ప్యానల్ వైస్ చైర్ పర్సన్ వేణుంబాకం విజయ సాయి రెడ్డికి అభి నందనలు, శుభాకాంక్షలు తెలుపు తూ ఇన్‌కం ట్యాక్స్ సమస్యలపై పార్లమె ంట్‌లో ప్రస్తావి చా లని వైఎస్ఆర్‌టిఎఫ్ నేతలు విజ్ఞప్తి చేశారు. ము ఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ ఆర్ఎస్ పి రాజ్య సభ ప్యానల్, వైస్ చైర్‌పర్సన్, వైఎస్ ఆర్ జాతీయ ప్రధాన కార్యదర్శి వైఎస్ఆర్ సిపి అనుబంధ సంఘాల రాష్ట్ర ఇన్‌చార్జ్ వేణు భాకం విజయసాయిరెడ్డిని పల్నాడు, బాపట్ల, నెల్లూ రు, ప్రకాశం, తిరుపతి జిల్లాల సమన్వయ కర్తగా నియమించిన సంద ర్భ ంగా హైదరాబాద్‌లోని వారి నివాసంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడ రేషన వ్యవస్థాపకులు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె.ఓబుళపతి మార్యద పూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.



విజయసాయిరెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

# డిసిఈబి సెక్రెటరీగా పురుషోత్తం బాబు

## - ఉత్తర్వులు జారీ చేసిన డిఇఓ

అనంతపురం న్యూటౌన్,

జులై 30 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా డిసిఈబి సెక్రెటరీగా పురుషోత్తం బాబు ను నియమిస్తూ జిల్లా విద్యా శాఖ అధికారిఎం. సాయి రామ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన 1999లో ఏపిపిఎస్సీ ద్వారా స్కూల్ అసిస్టెంట్ (గణితం)గా ఎంపికై ఉమ్మడి అనంతపురం జిల్లాలో ధర్మ వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొదటిసారి ఉద్యోగంలో చేరారు. 2005లో హెచ్ఎంగా పదోన్నతిపొంది సికెపల్లి మండలం న్యామద్దెల జిల్లా పరిషత్ పాఠశాలలకు బదిలీ, ఆ తర్వాత పామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు బదిలీ అయ్యారు. తాజాగా జరిగిన బదిలీల్లో పామిడి ఖాదర్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. తాజాగా డిసిఈబి సెక్రెటరీగా నియామకం పొందారు. ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.



డిఇఒకు పుష్పగుచ్ఛం అందిస్తున్న నూతన డిసిఈబి సెక్రెటరీ పురుషోత్తం బాబు

# పేద రైతులకు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రాప్తాడు,

జులై 30 ప్రభాతవార్త

రాప్తాడు మండల కేంద్రం లోని నిరుపేద రైతైన్న బోగిన పోతులయ్య వ్యవసాయం చేసు కోవడానికి పెట్టుబడి లేక చాలా ఇబ్బందులు పడుతు న్నా డని వైఎస్ఆర్ మండల నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రె డ్డి వెంటనే స్పందించి ఆదివారం వైఎస్ఆర్ మండల నాయ కులు ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. పేద రైతు బోగిన పోతు లయ్యకు స్థానిక వైఎస్ఆర్‌సిపి నాయకులు రూ.20 వేలు అందించారు. దీంతో రైతు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బోయ రామాంజినేయులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

# వైకాపా ప్రభుత్వంలో ఒక్క ఇళ్ళయినాపూర్తి చేసిన పాపాన పోలేదు

## - జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూధన్ రెడ్డి

కొత్తచెరువు,జులై 30,ప్రభాతవార్త

వైకాపా అధికారం చేపట్టినప్పటి నుండి నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్నా జగన్ లే ఔట్లలో ఒక్క ఇల్లు కూడా పూర్తి స్థాయిలో నిర్మించలేదని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్ రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండల కేంద్రంలో ఆదివారం ఆయన పార్టీ నాయకులతో కలసి పెనుకొండ రహదారిలోని సర్వే నెంబర్ 384,394, 483లో ఉన్న లే ఔట్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్వే నెంబర్ 384లో విలువైన ప్లాట్లను తమ అనుచరులకు, ఆమ్యామ్యాలు ముట్టజె ప్పిన వారికే మంజూరు చేశారని, 392లో 11 మందికి పట్టాలు ఇవ్వగా అవి ఎక్కడున్నా యో చెప్పేనాథుడే లేద న్నారు. 483 లో అయితే ఇంత వరకు మౌళిక సదుపాయలను కూడా కల్పించ లేక పోయారన్నారు. జగనన్న లే ఔట్ల సమీపంలోని కొండగలను బడానా యకు లు త్రవ్వి మట్టిని అమ్ముకుంటున్నా స్థానిక ఎమ్మెల్యే పట్టించు కున్న పాపాన పోలేదని, రాబోయే కాలంలో జనసేన తప్పకుండా అధికారం లోకి వస్తు ందని, కానీలను అభివృద్ధి పరచి జాతీయ నాయకుల పేర్లు పెడతామ న్నా రు. ఆయన వెంట జనసేన నాయకులు పూల శివ, పత్తి చంద్రశేఖర్, అబ్దుల్, తలారి పెద్దన్న, అల్లాడి జయరాం, పేరూరు శ్రీనివాసులు, బండ్ల చంద్రశేఖర్, కోటికి రామాంజి, పొట్లూరు చిరంజీవి, మిర్యాల లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



కొండను త్రవ్వి మట్టిని తరలించిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న చిలకం మదుసూధన్ రెడ్డి, జనసేననాయకులు



జగనన్న లే ఔట్‌లను పరిశీలిస్తున్న చిల కం మధుసూధన్ రెడ్డి, జనసేన నాయకులు

# టిడిపి అధికారంలోకి రాగానే 193 చెరువులను నీటితో నింపుతాం

## - ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డివి ఉత్తరకుమార ప్రగల్భాలే - మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

ఓబుళదేవరచెరువు, జూలై 30, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే హంద్రీనీవా సుజలస్రవంతి పథకం ద్వారా పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులను నీటితో నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యా మలం చేసి రైతన్నల మోములో చిరునవ్వులు పూయిస్తామని మాజీ మంత్రి, నియోజకరవ్గ టిడిపి ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుళరెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డివి కేవలం ఉత్తరకుమార ప్రగల్భాలేనని నియోజకవర్గానికి ఏం అభివృద్ధి చేశాడో చెప్పాలన్నారు. 193 చెరువులను నింపడమే తన లక్ష్యం అని నియోజకవర్గ రైతాంగానికి ఇచ్చిన హామీ ఏమైందని సూటిగా ప్రశ్ని ంచారు. నాలుగన్నరేళ్ల కావస్తున్నా ఏఒక ్క చెరువుకైనా నీటితో నింపారా అని అన్నారు. రైతు సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రైతులను నిలువునా దగా చేశారన్నారు. ఓడీచెరువు, అమడగూరు మండ లాల రైతులు వేరుశనగ పంట సాగు చేసి ప్రతి యేటా తీవ్రంగా నష్టపో తుంటే ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్, పంటనష్టపరిహారం ఇచ్చారా నని అన్నారు. పంటలు సాగు చేసి నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించి ఆదుకున్న ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి ఏంతో ఆర్భాంటా ప్రారంభించిన ఆర్బీకే కేంద్రాలు నేడు అలంకార ప్రాయాలుగా మారాయన్నారు. వీటి వల్ల రైతులకు ఒరిగిందేమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు సమీపి స్తున్నందన అక్కడక్కడ శంకుస్థానల పేరుతో వైసిపి ప్రభుత్వం హంగామా చేస్తోందని మండి పడ్డారు. సర్పంచ్‌ల నిధులను జగన్ దొడ్డిదారిన మళ్లించి కాజేశా దన్నారు. దీంతో సర్పంచ్‌లు గ్రామాల్లో మౌళిక వసతుల కోసం అప్పుల పాలయ్యార న్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసి సబ్ ప్లాన్ నిధులు పక్క దారి పట్టించి ఆయా వర్గాలకు తీరని అన్యాయం చేశాడన్నారు. జగన్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మా రిందని అన్నారు. రాత్రి కలలు కనడం వాటిని ఉదయం అమలు పరచ డం జగన్‌కు పరిపాటిగా మారిందని యద్దేవా చేశారు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి కేవలం రూ 54 కోట్ల ఆస్తిని తనఖా పెట్టి బ్యాంకులను బురిడీ కొట్టించి రూ 908 కోట్లు అప్పు ఉన్నట్లు ప్రతికల్లో వచ్చిన ప్రకటనను తాను ప్రజలకు వివరిస్తే అందులో తప్పేముందన్నారు. ఈ విషయం పట్ల తాను స్పం దించడం ప్రతిపక్ష పార్టీ నేతగా తన బాధ్యత అన్నారు. జగన్ పాలన పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందాన సాగుతోం దన్నారు. జగన్‌పాలనకు చరవ ుగీతం పాడేందుకు ప్రజలకు సిద్ధంగా ఉన్నార ని అధికార పార్టీ నేతలు గుర్తెరిగి మసలు కోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటసి పిట్టా ఓబుళరెడ్డి, కన్వీనర్ జయచంద్ర, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు పిట్టా ప్రభాకరరెడ్డి, టిడిపి నాయకులు షాను, ఆరీఫ్‌ఖాన్, గంటా శ్రీనివాసులు, నాగిరెడ్డి, షబ్బీర్, చాంద్‌బాష, గంగిరెడ్డి, ఎస్సీ సెల్ అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

# మణిపూర్ మారణకాండపై అనంతలో శాంతి ర్యాలీ

## - మణిపూర్ ఘటనపై స్పందించని సిగ్గు మాలిన ప్రభుత్వాలు - కులమతాలకు మధ్య చిచ్చు రాజేసిన బిజెపి-ఆర్ఎస్ఎస్‌కూటమి - బిజెపి ప్రభుత్వంపై ఇండియా కూటమి అవిశ్వాస తీర్మానం - మణిపూర్ ముఖ్యమంత్రి రాజానీమా చేయాలి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, జులై 30 ప్రభాతవార్త బ్యూరో

మణిపూర్‌లో జరుగుతున్న మారణ కాండకు బిజెపి ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ రాజానీమా చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. మణిపూర్ మారణకాండకు నిరసనగా యునైటెడ్ జాయిం ట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం సిపిఐ, సిపిఎం, ఇతర వామపక్ష పార్టీల నాయకులు, రాజకీ యాలు, కులమతాలకు అతీతంగా అన్ని ప్రతి పక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నిర్వహకులు, ముస్లిం, క్రిస్టియన్, మైనార్టీల ప్రతినిధులు, మేధావులు, మహిళలు నిరసన ర్యాలీకి హాజరయ్యారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కూడలిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సప్తగిరి సర్కిల్ మీదుగా టవర్‌క్లాక్ వరకు శాంతి ర్యాలీ కొనసాగించారు. ఈసందర్భంగా జగదీష్ మాట్లాడుతూ.. మణిపూర్‌లో జరుగుతున్న అరాచక త్వాన్ని నియంత్రించలేని దుస్థితిలో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దిగజా రిపోయిందని విరుచుకుపడ్డారు. దేశంలో 140 కోట్ల మంది జనాభా ఉంటే వంద కోట్ల పైబడి బిజెపిపై అవిశ్వాస తీర్మానానికి మద్దతు పలుకు తున్నార న్నారు. జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ.. మణిపూర్‌లో జరుగు తున్న మారణ కాండ భారతదేశం తలదించుకునేలా ఉందని ఏకరువు పెట్టా ృ. మణిపూర్ రాష్ట్రంలో ఘోరమైన ఘటనలు జరుగుతున్నా ప్రధాని నరేం ద్రమోదీ ఆ విషయంపై మీడియా ఎదుట కేవలం 36 సెకండ్లు మాత్రమే మాట్లాడటం సిగ్గుచేటన్నారు. మారణకాండపై నోరు విప్పాలని పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నా ప్రధాని మోదీ నోరు మెదపకుండా సమస్యను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడని మండి పడ్డారు. మణిపూర్‌లో ఇప్పటికే 160 మందికిపైగా మరణించారని సుమారు 5 వందల చర్చిలు, మసీదులు ధ్వంసం అయ్యాయని ఏకరువు పెట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రాంబూపాల్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరె డ్డి, రమణ, మల్లికార్జున, ఎఐ ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్స న్‌బాబు, ఎఐటియుసి జి ల్లా అధ్యక్షుడు రాజేష్‌గౌడ్, ఎపి మహిళా సమాఖ్య జిల్లా కార్య దర్శి పద్మావతి, అధ్యక్షురాలు పార్వతి, మానవ హక్కుల సం ఘం రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాదా గాంధీ, న్యూడె మోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇండ్లప్రభాకర్‌రెడ్డి, ప్రముఖ న్యాయవాదులు అబ్దుల్ రసూల్, ఐదుకల్లు రవి, వేణు, టిడిపి క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర అధయక్షులు స్వామిదాస్, సిపిఐ నాయకులు అల్లిపిరా, మనో హర్, కుల్లాయ్ స్వామి, మద్రిస్వామి, ఆనంద్, చాంద్‌బాషా, రాజు, సిపిఎం నాయకులు వలి, ముస్కి న్, వీరనారప్ప, ఎస్సీ, ఎస్టీ జేఏసి నాయకులు సాకే హరి, సామాజిక కార్య కర్త బాషా, ఇన్సాఫ్ నాయకులు ఖాజా హుస్సేన్, బంగారు బాషా, డిస్కో బాబు, తాజు, క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు స్వా మిదాస్, క్రైస్తవ మత పెద్దలు పాల్గొన్నారు.





నిరసన తెలియజేస్తున్న దృశ్యం

# రామరాజుపల్లి వన్నూర్‌రెడ్డికి రష్యాలో బెస్ట్ స్టూడెంట్ అవార్డ్

## - వన్నూర్‌రెడ్డికి అవార్డు దక్కటం గ్రామానికే గర్వకారణం
## - వన్నూర్‌రెడ్డిని ఘనంగా సన్మానించిన గ్రామస్థులు

పామిడి, జులై 30 ప్రభాతవార్త

రష్యాలో గత వందేళ్ళకుపైగా గుర్తింపు పొంది నోబెల్ బహుమతిని అందు కున్న క్రిమియా స్టేట్ యూనివర్శిటీలో మెడిసిన్ విద్యన భ్యశించిన డాక్టర్ యాపర్ల వన్నూర్‌రెడ్డికి బెస్ట్ స్టూడెంట్ అవార్డు దక్కటం రామరాజుపల్లి గ్రామానికే గర్వకారణం అని ఎంపీపీ బోగాతి మురళీమోహన్‌రెడ్డి పేర్కొ న్నా రు. రష్యా క్రిమియా స్టేట్ యూనివర్శిటీలో బెస్ట్ స్టూడెంట్ అవార్డును పొందిన మండల పరిదిలోని రామరా జుపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ యా పర్ల వన్నూర్‌రెడ్డితో పాటు ఆయన తల్లిదండ్రులను ఆదివారం గ్రామంలో ఎంపీపీ భోగాతి మురళీ మోహన్‌రెడ్డి, వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, సర్పంచు ముత్యాలురెడ్డి, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు.

అనేక ఆటుపోట్లను అధిగమించిన డాక్టర్ యాపర్ల వన్నూ ర్‌రెడ్డి తల్లిదండ్రులు తమ ఉన్నటువంటి పొలాన్ని సైతం విక్రయించి ఆయ న్ను స్టేట్స్‌లో చదివించటం జరిగిందన్నారు. తల్లిదండ్రుల ఇబ్బందులు పుట్టి పెరిగిన గ్రామ పరిస్థితులను అవగతం చేసుకున్న యాపర్ల వన్నూర్‌రెడ్డి ఎలా గైనా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సంకల్పించి డాక్టరేట్‌ను పూర్తి చేసు కుని విద్యనభ్యశించిన రష్యా క్రిమియా స్టేట్స్ యూ నివర్శిటీలో బెస్ట్ స్టూడె ంట్ అవార్డును పొందటం 40 ఏళ్ళ తెలుగు రాష్ట్రాల చరిత్రలో మొట్టమొదటి సారి కావటం ఇంతటి కీర్తిని సొంతం చేసు కున్న డాక్టర్ యా పర్ల వన్నూర్‌రెడ్డి రామరాజు పల్లికి చెందిన వారు కావటం పట్ల తమకెంతో సంతోషాన్ని ఇస్తుం దన్నారు. డాక్టర్ యాపర్ల వన్నూర్‌రెడ్డి భవిష్యత్తులో మరి ంత ఉన్నతంగా ఎదుగుతూ జ న్మనిచ్చిన తల్లిదండ్రులకు పుట్టిపెరిగిన గ్రామం ఖ్యాతిని ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. సిఐ రాజశేఖర్‌రెడ్డి, వైసీపీ నాయకులు జోజోడే కుమార్, హరినాథ్‌రెడ్డి, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



అవార్డు ను పొందిన డాక్టర్ యాపర్ల వన్నూర్‌రెడ్డి



డాక్టర్ యాపర్ల వన్నూర్‌రెడ్డిని సన్మా నిస్తున్న ఎంపీపీ, వైసీపీ నాయకులు

# కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు పట్ల బిజెపి ద్రోహాన్ని వ్యతిరేకించండి

## - సిపిఎం మండల కార్యదర్శి పోతులయ్య

రాప్తాడు, జులై 30 ప్రభాతవార్త

ఉక్కు పరిశ్రమ సాధించలేని వైసీపీ, టిడిపి, జనసేన రాజకీయాలను నిరసించాలని, కలెక్టరేట్ వద్ద ధర్నా చేపడుతున్నామని సిపిఎం పార్టీ రాప్తాడు కార్య దర్శి పోతులయ్య తెలియజేశారు. రాప్తాడు మండల కేంద్రంలో కర పత్రాలు విడుదల చేశారు. ఈసందర్భంగా పోతులయ్య మాట్లాడుతూ.. నేడు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని రైతులు, కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. కడప ఉక్కు పరిశ్రమ లాభదాయకం క ఆదని కేంద్ర హోంశాఖ మంత్రి నిత్యానందరాయి ఆంధ్రప్రదేశ్ ఎంపిలకు పార్లమెంట్‌లో రాతపూర్వకంగా చెప్పేశారన్నారు. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండి యా (సెయిల్) అధ్యయనం చేసిన నివేదిక ఇచ్చిందన్నారు. అందువల్ల కప ఉక్కు పరిశ్రమ స్థాపించడం సాధ్యం కాదని బిజెపి ప్రభుత్వం సిగ్గు లేకుం డా ప్రకటించడం దారుణం అన్నారు. 2014 రాష్ట్ర విభజన చట్టంలో భాగంగాకడపలో ఉక్కు పరిశ్రమ అనంతపురంలో కేంద్రీయ విశ్వవిద్యాలయం బెల్‌నాసిల్ పరిశ్ర మలు, టెక్స్‌టైల్ పార్కు కర్నూలులో రూ.400 కోట్లతో ఇండియన్ ఇన్స్ ట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ట్రిబుల్ ఐటి ఇంకా అనేక హామీలు తుంగలో తొక్కిందన్నారు. ఈ కార్యక్రమానికి అం దరూ తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో శేషు మల్లేష్, ప్ర తాప్, మధు, పెద్దన్న పోతుల య్య, రైతులు కార్మి కులు పాల్గొన్నారు.



ధర్నా పత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం